ఈనాడు
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ

శనివారం అక్టోబరు 12, 2024

మీలోనూ ఉంది ఆ శక్తి

ఈనాడు, కాకినాడ:
దుర్గాదేవీ నమోస్తుతే అంటూ విజయ రూపిణిని భక్తులు కొలుస్తారు. జ్ఞానం, ఐశ్వర్యం, శక్తి స్వరూపాల సమాహారమే జగన్మాత. మనలో ఉన్న బలహీనతలను అధిగమించి శక్తిని మేల్కొలిపి ముందడుగు వేయాల్సిన తరుణమిది. అమ్మవారు అందించే జీవన సూత్రాలు, మంచి- చెడులను బోధిస్తున్నాయి. ఈ దసరా వేళ.. ఆ ఆయుధాల విశేషాలేంటో చూద్దామా.



- దుర్గమ్మ నుంచి గ్రహించాల్సినవి ఎన్నో
- నేడు దసరా పండగ

1 శంఖం

"సంతోషానికి చిహ్నం.. శంఖు ధ్వని నిత్య సంతోషంగా జీవకోటిని జీవింపమని ప్రేరేపిస్తోంది."

● ఉమ్మడి జిల్లాలో 19.61 లక్షల కుటుంబాలు ఉన్నాయి. కొవిడ్..ఆ తర్వాత వైరస్ గాలి తప్పిన పాలనతో వ్యవస్థలు దెబ్బతిన్నాయి. చాలా కుటుంబాల్లో సంతోషం కరవు. విజయాలు వరించాలని, కష్టాలు తీరి జీవనం సాగాలన్నది అందరి ఆకాంక్ష.

2 విల్లు

"గురి తప్పని లక్ష్యానికి చిహ్నం.. వెనుకడుగు వేయకుండా ముందుకు సాగితే అన్నీ విజయాలే."

● ఉమ్మడి జిల్లాలో డిగ్రీ వరకు 9.04 లక్షల మంది ఉన్నారు. నిరుద్యోగులూ లక్షల్లోనే. స్వయం ఉపాధి అవకాశాలకు ప్రభుత్వం కృషిచేయాలి.

3 త్రిశూలం

"ధైర్యానికి ప్రతీక.. శారీరక, మానసిక, ఆధ్యాత్మిక అవరోధాలు తొలగిస్తుంది."

● 2011 గణన ప్రకారం ఉమ్మడి తూర్పులో మహిళలు 28.28 లక్షల మంది. అనేకచోట్ల ఇంటా బయటా వేధింపులు ఎదురవుతున్నా మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతున్నారు. అన్నిరంగాల్లోనూ రాణిస్తున్నారు. తలచుకుంటే ప్రతి స్త్రీ ఓ శక్తిస్వరూపమే. ఆమెకు ఆమే సాటి.

4 ఖడ్గం

"పదునైన జ్ఞానానికి నిదర్శనం. దుర్గుణాలను నిర్మూలిస్తుంది."

● యువత గంజాయి, మత్తు వ్యసనాలకు బానిసలై, నేర చరిత వైపు వెళ్తూ జీవితాలు నాశనం చేసుకుంటున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. వాస్తవ ప్రపంచంలో జీవించి, సన్మార్గంలో కష్టపడి రాణిస్తే అయినవారికి ఆనందం మిగిల్చినట్లే.

5 సుదర్శన చక్రం

"ధృడ సంకల్పానికి, ధర్మాచరణకు ప్రతీక. ఎలాంటి ఆపదలు ఎదురొచ్చినా ఎదుర్కోవాలని సూచిస్తోంది."

● వరదలు వంటి విపత్తులు వెంటాడే గోదావరి, సాగర తీర ప్రాంతాలివి. ఆపదలను ధైర్యంగా ఎదుర్కొంటున్నా సాంత్వన చేకూర్చే చర్యలు ప్రభుత్వం నుంచి ఊపందుకోవాలి.

6 కమలం

"త్యాగానికి చిహ్నం. మట్టిలో మాణిక్యంలా, బురదలో పుట్టిన కలువలా వికసించాలని అర్థం."

● మన వద్ద శ్రామికులు 21.7 లక్షలు ఉన్నారు. అందులో వ్యవసాయ కార్మికులు 13.49 లక్షలు, వ్యవసాయేతర 8.2 లక్షలు. యువత ఆయా రంగాల్లో ముద్ర వేస్తున్నారు.

7 ఓం

ఈ గుర్తులో సర్వశక్తులు ఉన్నాయి.

● మనవద్ద నాలుగు విశ్వవిద్యాలయాలు, 30 ఇంజినీరింగ్, నాలుగు వైద్య కళాశాలలు, 29 డిగ్రీ కళాశాలలు, 19 వృత్తివిద్యా కళాశాలలు, 224 జూ..కళాశాలలు ఉన్నాయి. ప్రాథమిక విద్య నుంచి హైస్కూలు వరకు 6,135 బడులు ఉన్నాయి. ఇవన్నీ జ్ఞానాన్ని పెంచే ప్రాంగణాలే.. ఇక్కడి నుంచే సన్మార్గం దిశగా అడుగులు పడాలి.

8 గద

"బలం, విధేయత, ప్రేమ, భక్తికి ప్రతీక.."

● కక్షలు వీడి సామరస్యంగా సాగితే అంతా ప్రశాంతమే. కొందరు ఆక్రమణలకు, అక్రమ తవ్వకాలకు తెగబడడం సమస్యగా మారింది. ప్రేమానురాగాలు వెల్లివిరియాలని, శాంతియుత వాతావరణం నెలకొనాలన్నది అందరి ఆకాంక్ష.

9 హస్తాలు

అభాగ్యులకు అభయాన్ని ఇస్తాయి. చెడునూ నిర్మూలిస్తాయి. మనం గ్రహించాల్సింది ఇదే.

10 సింహం

శౌర్యానికి ప్రతీక. సందర్భంబట్టి ధైర్య, పరాక్రమాలను ప్రదర్శించాలి.

డీఎస్సీ అభ్యర్థులకు శిక్షణ

అమలాపురం కలెక్టరేట్: ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన డీఎస్సీ అభ్యర్థులకు శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి జ్యోతిలక్ష్మీదేవి తెలిపారు. గతంలో రెండు పర్యాయాలు డీఎస్సీ అభ్యర్థులకు శిక్షణ ఇచ్చి, దాదాపు 50 శాతం మంది ఉద్యోగాలు సాధించిన సంస్థలకు మాత్రమే దరఖాస్తు చేయడానికి అర్హత ఉందన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 21 వరకు గడువుందని ఆమె తెలిపారు.

భక్తుల ఇక్కట్లపై కన్ను



సీసీ కెమెరాలతో పర్యవేక్షణ

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం సత్యదేవుని ఆలయం వద్ద పర్వదినాల్లో తీవ్ర రద్దీ ఉంటుంది. కమాండ్ కంట్రోల్ రూంలో సీసీ కెమెరాలను అధికారులు, సిబ్బంది పర్యవేక్షిస్తుంటారు. ఇకపై రాష్ట్ర సచివాలయంలో ఉన్న రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) ద్వారా కూడా అధికారులు కన్నేయనున్నారు. ఈ ఆలయంలోని సుమారు 250 సీసీ కెమెరాలను ఆర్టీజీఎస్‌తో అనుసంధానం చేశారు. ఉత్సవాలు, ఇతర రద్దీ వేళల్లో సచివాలయం నుంచి పర్యవేక్షణ ఉంటుంది. పిఠాపురం, సామర్లకోట, అంతర్వేది, వాడపల్లి ఆలయాల్లో సీసీ కెమెరాలు ఆర్టీజీఎస్‌తో సంధానం కానున్నాయి.

● అన్నవరం ఆలయంలోని అన్ని విభాగాల వద్ద ఫిర్యాదు పుస్తకాలను 2017లో ఏర్పాటు చేశారు. వాటిని పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకునేవారు. 2020 తర్వాత నుంచి వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు.

సలహాలకు బాక్సులు

ప్రస్తుత కూటమి ప్రభుత్వం సలహా బాక్సులు ఏర్పాటుచేయనుంది. వీటిపై ఈవో ఫోన్‌నంబరు, మెయిల్ చిరునామా ఇతర వివరాలు ఉంటాయి. రాష్ట్రస్థాయిలోనూ ప్రత్యేకంగా వాట్సాప్ నంబరును దేవాదాయశాఖ త్వరలోనే తీసుకురానుంది.

తీరంలో పర్యాటకుల సందడి - వివరాలు 14లో

దరఖాస్తు దశలోనే.. ఒత్తిళ్లు

- 413 మద్యం దుకాణాలు.. 11,562 దరఖాస్తులు
- కొన్నిచోట్ల సిండికేట్ల మాయాజాలం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాజకీయ ఒత్తిళ్లు, సిండికేట్ల మాయాజాలం, ఎక్కడికక్కడ పైరవీలు.. మద్యం దుకాణాల లైసెన్సుల కోసం దరఖాస్తుల దశలోనే చక్రం తిప్పారు. ఆఖరిరోజైన శుక్రవారం ఒకటే హడావిడి. కొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల జోక్యం ఆగలేదు.. ఇంకొందరు నేతలు ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టేలా వ్యవహరించారు. కాకినాడ, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లో తక్కువ దరఖాస్తులు రావడమే ఇందుకు నిదర్శనం.

ఇదీ దరఖాస్తుల తీరు

జిల్లా	కేటాయించిన దుకాణాలు	దాఖలైన దరఖాస్తులు
కాకినాడ	155	3,204
అంబేడ్కర్ కోనసీమ	133	3,990
తూర్పుగోదావరి	125	4,368



కాకినాడ నార్త్ ఎక్సైజ్ స్టేషన్‌లో దరఖాస్తుదారుల సందడి

ఎక్కువ, తక్కువ ఎక్కడంటే..

తూర్పుగోదావరి జిల్లాలో అత్యధికంగా 125 దుకాణాలకు 4,368 దరఖాస్తులొచ్చాయి. ఈ జిల్లాలో 34వ దుకాణానికి తక్కువగా 12 రాగా ఎక్కువగా 54వ దుకాణానికి 67 వచ్చాయి. ☛ కాకినాడ జిల్లాలో 155 దుకాణాలకు 3,204 దరఖాస్తులు రాగా, 67వ నంబరుకు తక్కువగా 10, ఎక్కువగా 132కు 43 దరఖాస్తులు వచ్చాయి. ☛ కోనసీమలో 133 దుకాణాలకు 3,990 దరఖాస్తులు వచ్చాయి. 122కు తక్కువగా 12, ఎక్కువగా 39వ నంబరు దుకాణానికి 53 వచ్చాయి.

రాజకీయ పైరవీలు

కొన్ని నియోజకవర్గాల్లో దరఖాస్తులు వేయకుండా అడ్డుకోవడం, బెదిరింపులకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో ప్రైవేటు మద్యం దుకాణాలు నిర్వహించి, వాటిని వైకాపా పాలనలో ప్రభుత్వ దుకాణాలకు అద్దెకిచ్చిన కొందరు వ్యాపారులు కూడా చక్రం తిప్పారు. ఇప్పుడు లైసెన్స్‌లు పొందినా, నిర్వహణకు అద్దె దుకాణాలు దొరక్కుండా.. దరఖాస్తులు వేయకుండా చేశారనే విమర్శలు ఉన్నాయి. దుకాణాలు కావాలంటే తమకు కొంత వాటా ఇవ్వాలంటూ, వారిని దారిలోకి తెచ్చుకుంటున్నారనే వాదన బలంగా ఉంది.

మూడు జిల్లాల పరిధిలో 413 దుకాణాలకు 11,562 దరఖాస్తులొచ్చాయి. ప్రభుత్వానికి రూ.230.42 కోట్ల మేర లైసెన్స్ ఫీజు కింద ఆదాయం సమకూరనుంది. శని, ఆదివారాలు దరఖాస్తులు పరిశీలిస్తారు. 14న కాకినాడ, కోనసీమ జిల్లాలకు కలెక్టరేట్లలో, తూర్పుగోదావరి జిల్లాకు రాజమహేంద్రవరంలోని ఆనం కళాకేంద్రంలో లాటరీ పద్ధతిన ఎంపిక చేస్తారు. సోమవారం ఉదయం 7 నుంచి ప్రక్రియ ప్రారంభిస్తారు. దరఖాస్తుదారులు ఎంట్రీ పాస్‌తో పాటు ఓటరు గుర్తింపుకార్డు/ డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్టు/బ్యాంకు పుస్తకం/ఆధార్/ ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు ఉంటేనే అనుమతిస్తారు. 16 నుంచి కొత్త దుకాణాల్లో మద్యం విక్రయాలుంటాయి.

14న లాటరీ, 16న విక్రయాలు..

కాటన్ కట్టడం.. కనుమరుగయ్యే ప్రమాదం

రాజోలు, న్యూస్‌టుడే: జాతీయ రహదారి-216 బైపాస్ రోడ్డు నిర్మాణం రాజోలు మండలంలోని పురాతనమైన శివకోటి లాకుల మీదుగా వెళుతుండడంతో ఆ ప్రాంత రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. బైపాస్ నిర్మాణం మార్పు చేయాలని లేకపోతే వందేళ్ల చరిత్ర గల కాటన్ నిర్మించిన లాకులు కనుమరుగవుతాయని కలత చెందుతున్నారు. దీని పరిధిలో మలికిపురం, సఖినేటిపల్లి మండలాల్లో 17 వేల ఎకరాల వరి సాగవుతోంది. ప్రస్తుతమున్న ఎలైన్‌మెంట్‌ను మార్చకపోతే ఆయకట్టుకు నీరందే మార్గం మూసుకుపోతుందని రైతులు చెబుతున్నారు.



శివకోటి లాకుల

సమీప భవిష్యత్తులో ఆయకట్టు పరిధిలో ఉప్పునీటి సాంద్రత పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ విషయాన్ని జలవనరుల శాఖ అధికారులు గతంలో విన్నవించినా ఇప్పటివరకు అలైన్‌మెంట్‌ను మార్చలేదు. ఇటీవల జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్ లాకులను పరిశీలించి అధికారులతో చర్చించారు. నీటిపారుదల, లాకులకు ఎలాంటి అడ్డంకులు లేకుండా బైపాస్ రోడ్డును 200 మీటర్ల దూరానికి మార్పు చేసేలా ఎన్‌హెచ్ ఉన్నతాధికారులతో సంప్రదింపులు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రాధాన్య కట్టడం పరిరక్షణతో పాటు రైతుల శ్రేయస్సు కోరి బైపాస్ నిర్మాణాన్ని మార్పుచేయాలని రైతులు కోరుతున్నారు.

రాయితీపై నూనె విక్రయాలు ప్రారంభం

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: నిత్యావసరాల ధరలు నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. శుక్రవారం నుంచి జిల్లాలోని పలు దుకాణాలు, రైతుబజార్లలో రాయితీపై వంటనూనె విక్రయాలు ప్రారంభించింది. జిల్లాలో 15 ప్రైవేటు దుకాణాలు, మూడు రైతుబజార్లలో విక్రయ కేంద్రాలు ప్రారంభించినట్లు డీఎస్‌వో ఉదయ్‌భాస్కర్ తెలిపారు. పామాయిల్ లీటరు రూ.110, సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.125 చొప్పున అందిస్తున్నామని వివరించారు. ఒక కార్డుపై పామాయిల్ మూడు లీటర్లు, సన్‌ఫ్లవర్ లీటరు ఇస్తామని చెప్పారు.



కిరాణా వర్తకుల యూనియన్ కార్యాలయం వద్ద నూనె ప్యాకెట్లతో ప్రతినిధులు

చెవికి విశ్రాంతినిద్దాం..!

అమలాపురం కలెక్టరేట్: వేడుక ఏదైనా ప్రస్తుతం డీజే శబ్దం సర్వసాధారణమైపోయింది. పెళ్లిళ్లు, జన్మదినాలు, ర్యాలీలు, వేడుకలు ఇలా కార్యక్రమం ఏదైనా డీజే మోత మోగుతోంది. గతంలో ఎక్కడో పబ్‌లకు పరిమితమైన ఆ సంస్కృతి పల్లెలను అదరగొడుతోంది. ఇప్పటికే వాయు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరవుతున్న జనం శబ్ద కాలుష్యంతో మరింత కలవరపడుతున్నారు. ప్రస్తుతం దసరా ఉత్సవాల్లో ఊరేగింపులకు నిర్వాహకులు డీజేలతో సమాయత్తం అవుతున్నారు.



డీజే బాక్సులు

ఇదీ ముప్పు..: సాధారణంగా మన చెవులు 120 నుంచి 130 డెసిబుల్స్ వరకు భరించగలవు. 150 డెసిబుల్స్ వరకు వెళితే కర్ణభేరి దెబ్బతినే ప్రమాదం ఉంది. రక్తపోటు పెరుగుతుంది. డీజేబాక్సుల నుంచి వచ్చే వైబ్రేషన్‌తో నాడీ వ్యవస్థ దెబ్బతిని మెదడుకు రక్త సరఫరా తగ్గడం, గుండెకు రక్తం సరఫరా చేసే నాళాలు మూసుకుపోయి గుండెపోటు వచ్చే ప్రమాదం ఉన్నట్లు వైద్య నిపుణులు చెబుతున్నారు. గర్భిణులు డీజే బాక్సుల నుంచి వచ్చే అధిక శబ్దాలు వింటే గర్భస్థ పిండంపై తీవ్ర ప్రభావం పడుతుందని వైద్యులు తెలిపారు.

బాధితులు పెరుగుతున్నారు..: చెవి సంబంధిత సమస్యలతో ఆస్పత్రికి వచ్చేవారి సంఖ్య పెరుగుతోంది. ఉత్సవాలు, ఊరేగింపుల సమయాల్లో బాధితుల సంఖ్య మరింత ఎక్కువగా ఉంటోంది. చెవిని కాపాడుకోవాలంటే నిశ్శబ్దాన్ని పాటించాలి.

- అనూష, ప్రభుత్వ ఈఎన్‌టీ వైద్యులు, అమలాపురం

13 వాహనాల కలయిక.. చూడచక్కని వేడుక

16న విజయబేతాళ మహోత్సవం

న్యూస్‌టుడే, అంబాజీపేట

పదమూడు దేవుని ప్రతిరూపాలతో కూడిన వాహనాల ఊరేగింపు విజయదశమి తరువాత అంబాజీపేటలో కనువిందు చేయనుంది. దసరా పురస్కరించుకుని బేతాళస్వామి వాహన మహోత్సవాన్ని 16న బుధవారం నిర్వహించనున్నారు. లక్ష్యాల్ని సాధించడానికి బేతాళుడిని పూజించటం అనాదిగా వస్తున్న సంప్రదాయం. రంగూన్, బర్మా (మయన్మార్)లో బేతాళుడి ఉత్సవాలు నిర్వహిస్తారు. ఆయా ప్రాంతాలకు వెళ్లిన కొందరు పూర్వీకులు ఇక్కడ 58 ఏళ్లుగా విజయబేతాళ వాహన మహోత్సవాలు నిర్వహిస్తున్నారు.



అంబాజీపేటలోని విజయబేతాళస్వామివారు

అంబాజీపేటకు ప్రత్యేకం..: అంబాజీపేటలో 1967లో ఏర్పాటైన శెట్టిబలిజ అభ్యుదయ సంక్షేమ సంఘం, ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అయిదు దశాబ్దాలకుపైగా వాహన మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. విజయబేతాళస్వామి ఆలయాన్ని 30 ఏళ్ల క్రితం నిర్మించారు. ఇక్కడి 13 శెట్టిబలిజపాలేలకు చెందిన ప్రజలు ఆయా ప్రాంతాల నుంచి ప్రత్యేకంగా తయారు చేసిన వాహనాలపై దేవుళ్ల విగ్రహాలను ఉంచి ఊరేగింపు నిర్వహిస్తారు. బ్యాండు మేళాలు, డప్పులు, మంగళవాయిద్యాలు, గరగ నృత్యాలు, ఛేడీతాళింఖానల నడుమ వాహన మహోత్సవం సాగుతుంది.

గజరాజులొచ్చాయి..

ద్రాక్షారామ: ద్రాక్షారామ దసరా ఉత్సవాలకు ఏనుగుల సంబరం అనే పేరు కూడా ఉంది. సాక్షివారి వీధి, బుర్రావీధి, కర్రివారి వీధిల్లో బుధవారం జరగనున్న గజరాజ వాహన వేడుకలకు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ వాహనాలను విద్యుత్తు దీపాలతో సుందరంగా అలంకరిస్తున్నారు. వెలంపాలెం గోగులాంబ వీధిలో నిర్వహించే ఉత్సవాలను చిన్న ఏనుగుల సంబరంగా పిలుస్తారు. ద్రాక్షారామలో పూర్వం నుంచి కూడా ఈ ఏనుగుల సంబరం ఏటా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందుకు మూడు ఏనుగులను సిద్ధం చేయగా.. ఒక్కో ఏనుగుకి సుమారు రూ.3 లక్షల వరకు ఖర్చు చేస్తారని నిర్వాహకులు తెలిపారు. సాంస్కృతిక ప్రదర్శనలను సైతం ఏర్పాటు చేయనున్నారు. ఈ సంబరాలను తిలకించడానికి ద్రాక్షారామ పరిసర ప్రాంతాల నుంచి వేలాది మంది ప్రజలు తరలిరానున్నారు.



కర్రివారివీధిలో సిద్ధమవుతున్న గజరాజ వాహనం

చెప్పినా వినరు.. నిబంధనలు పాటించరు..!



ముమ్మిడివరం గేటు కూడలిలో ఫోన్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారుడు.. మరోవైపు వన్‌వేలో వెళుతున్న కారు

జిల్లా కేంద్రమైన అమలాపురం పట్టణంలో దసరా ఉత్సవాలను తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలతో రద్దీ పెరిగింది. చాలామంది వాహనదారులు నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారం నడుపుతుండడంతో శుక్రవారం ట్రాఫిక్ సమస్యలు ఎదురయ్యాయి. అపసవ్య మార్గంలో రావడం, నిషేధిత యూటర్న్‌లోకి ప్రవేశించడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడంతో పలువురు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఆయా ప్రధాన ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను నియంత్రించే పోలీసులు కనిపించకపోవడంతో ప్రయాణికులతో పాటు నడకమార్గంలో వెళ్లేవారికీ అవస్థలు తప్పలేదు. - న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

ఆపద్బాంధవి.. ఆది పరాశక్తి

ద్రాక్షారామ: దసరా వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. అమ్మవారి 18 శక్తి పీఠాల్లో రెండు మన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉండటం విశేషం. దుర్గామాతను నెలకొల్పి నేడు పదో రోజు శనివారం ఆయా ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

● అష్టాదశ శక్తిపీఠాల్లో 12వ పీఠంగా విరాజిల్లుతున్న ద్రాక్షారామ మాణిక్యాంబ అమ్మవారి ఆలయంలో దసరా రోజు విశేష పూజలు జరగనున్నాయి. ఉదయం 4 గంటలకు మేలుకొలుపు, సుప్రభాతసేవ, 5 గంటల నుంచి ప్రాతఃకాలార్చన, తీర్థపుబిందె, బాలభోగం, 6.30 గంటల నుంచి ప్రథమాభిషేకం, ప్రథమార్చన, దధి నివేదన సేవ జరుగుతాయి. 7 గంటల నుంచి భక్తులు కుంకుమార్చనలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మహానివేదన, సాయంత్రం 3 గంటల నుంచి ప్రత్యేక అలంకరణలో అమ్మవారి దర్శనాలు ఉంటాయి. సాయంత్రం 4 గంటలకు సువర్ణ, రజత పుష్పాలతో అర్చన, 5.30 గంటలకు అమ్మవారి నగరోత్సవం, రాత్రి 7.30 గంటలకు వేగాయమ్మపేట ఆస్థానమండపం వద్ద శమీపూజ అనంతరం గ్రామోత్సవం జరుగుతుంది. చివరి రోజు అమ్మవారిని విజయదుర్గాదేవి రూపంలో అలంకరిస్తారు.



మాణిక్యాంబ అమ్మవారు

పెట్రోలు విక్రయ కేంద్రాలపై దాడి

అంబాజీపేట, న్యూస్‌టుడే: ముక్కామల పెట్రోలు బంకు సమీపంలో అనధికారికంగా నిర్వహిస్తున్న నాలుగు లూజు పెట్రోలు విక్రయ కేంద్రాలను సీజ్ చేసినట్లు తహసీల్దారు జె.వెంకటేశ్వరి శుక్రవారం తెలిపారు. ఆరుబయట పెట్రోలు సీసాలు, డబ్బాలుంచి విక్రయిస్తున్నారని ఫిర్యాదులు రావడంతో సీజ్ చేశామన్నారు. వీఆర్వో కొమలి తదితరులు పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి ప్రతిపాదనలు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: జిల్లాలో రోడ్లు భవనాల శాఖ ఆధీనంలోని నాలుగు రాష్ట్ర రహదారులను పి.పి.పి. (ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం) విధానంలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు డిప్యూటీ ఇంజినీర్ జి.రాజేంద్రప్రసాద్ తెలిపారు. జిల్లాలో రాజవరం-పొదలాడ, అమలాపురం- బొబ్బర్లంక, మండపేట-జొన్నాడ, ద్వారపూడి-యానాం రహదారులను సుమారు 10 సంవత్సరాలపాటు అభివృద్ధి నిర్వహణకు ప్రతిపాదించారు. ఈ రహదారులను ఏడు మీటర్ల చొప్పున వెడల్పు చేసి అభివృద్ధి చేస్తారు. నాలుగు రహదారుల పొడవు సుమారు 190 కిలో మీటర్లు. ఒక్కో రహదారిలో రోజుకు సుమారు పదివేల పాసింజర్ కార్ యూనిట్ తాకిడి ఉంటుందని అంచనా.



పి.గన్నవరం వద్ద అధ్వానంగా రాజవరం-పొదలాడ రహదారి

EENADU Classifieds

AGRI BUSINESS

POULTRY

VSAP De oiled rice bran (DOB) పౌల్ట్రీ ఫీడ్ 13,500/టన్నుకు అందుబాటులో ఉంది. సంప్రదించండి: 9246524659

AUTO

VEHICLES FOR SALE

2017 మోడల్ (August) Toyota Fortuner, High end మోడల్, ఆటోమేటిక్, ... ✆ 94418 16973, 93961 33355.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

FINANCIAL SERVICES

మీకు అవసరమైన ... ✆ 9701157111, 9063669897.

INDUSTRY

MACHINERY FOR SALE

GEN Samrat హార్వెస్టర్ మిషన్లు ... Ph: 9246249643, 9000688888

PERSONAL INTEREST COURSES

GST and Accounts free demo Experienced Faculties ... Interest ఉన్నవారు సెల్: KR Tech Solutions. Cell: 82477 17876.

PEOPLE CARE

... ✆ 77998 85562, 95730 30504.

REAL ESTATE

GENERAL

కొవ్వూరులో స్థలములు అమ్మకం. ... ✆ 90003 39911.

కంట్రోల్ హౌస్ 40x8 ... Ready to Use ... Contact: 93463 35296, 93475 67631.

పెద్ద ప్రేక్షక ... ✆ 62814 50338/ 99899 30864.

FLAT FOR SALE

AMALAPURAM

అమలాపురం పట్టణం, ... 2 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ 92466 93 37, 98 48 96 29 41.

KAKINADA CITY

2 BHK Luxury Flats Ready to Occupy, No GST. Near to Subhankethan School, Trust Hospital, Sarpavaram, Kakinada. ✆ 97010 91555, 99773 11112.

కాకినాడ సిటీలో 2 3 BHK ... ✆ 91 94937 41669.

కాకినాడ, ... Opp APSP ... No.402, 3 BHK ... ✆ 99488 93339.

Kkd, ... 3 BHK ... ✆ 99890 96666, 89886 55420.

★★★ కాకినాడలో 150 ... ★ AFSP ... KAUDA ... ✆ 97014 25394 ...

కాకినాడ, FCI ... 3 BHK ... ✆ 92474 61155, 84990 95062.

2 & 3 బెడ్ ఫ్లాట్స్ ... ✆ 98480 47799.

కాకినాడ, గంగరాజునగర్ రోడ్ నెం. 6, ... 3 BHK ... ✆ 93332 01423, 99849 44474.

కాకినాడ, కొండయ్యపాలెం, ... 2000 sft ... 3 BHK ... ✆ 99896 41785.

దేవి టు ఆఫ్యూస్, కాకినాడ, ... 1800 Sft. ... ✆ 99890 32629, 96403 29999.

KAKINADA RURAL

కాకినాడ, గంగరాజునగర్ రోడ్ నెం.3 ... 3 BHK ఫ్లాట్ మరియు ... ✆ 93973 22233.

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి, మోరంపూడి, ... 2 BHK East & West ... Flats 1050 ... ✆ 98850 81813.

దానవాయిపేట, ... ✆ 89889 84333.

RAJAMAHENDRAVARAM RURAL

Rjy, కొంతమూరు ... 2 BHK, W/F, 1200 Sft. & N/F, 1100 Sft. ... Sft. 2,499/- ... ✆ 92223 34455.

GENERAL

3BHK W/F Flat, 2nd Floor, near (Old Mahalakshmi Temple), RJY for sale. Puja, Car prkg, Mod. Kitchen, Cont: 9849431113. No Brokers please.

2BHK Flat - 1200 Sft W/F, 5th Floor B-506 in BRK Royal City; Opp: East Railway Station; Rajahmundry is for Sale. Ph: 96128 00068.

RJY, J.N.రోడ్, ... 3 BHK, 1625 Sft, E/W ... ✆ 93919 11999, 83745 67777.

రాజమండ్రి, ... 2140 ... ✆ 84979 69999.

HOUSE FOR SALE

KAKINADA CITY

కాకినాడ, రేచర్లపేట, ... 207 చ॥గ॥లో W/F 2 ఫ్లోర్ల బిల్డింగ్ & మెహెర్‌నగర్‌లో GPT ఎదురు రోడ్‌లో 136 చ॥గ॥లలో E/F డ్యూప్లెక్స్ బిల్డింగ్ అమ్మబడును. ✆ 76600 90990.

కాకినాడ, భానుగుడి, శ్రీరామనగర్, కాపుల వారి వీధిలో ఇండివిడ్యువల్ హౌస్ 220 చ॥గ॥లో గ్రౌండ్ ఫ్లోర్, 1 & 2 ఫ్లోర్, ఫ్లోర్‌కి 2 పోర్షన్ చొప్పున మొత్తం 6 2BHK పోర్షన్లు అమ్మబడును. ✆ 92466 93388.

KAKINADA RURAL

కాకినాడ, సర్పవరం జం. దగ్గరగా ప్రకృతి ఆశ్రమం - రమణయ్యపేట రోడ్డులో చాకో గార్డెన్స్‌లో సౌత్ వెస్ట్ 280 గజాల స్థలంలో గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్ సెమి కమర్షియల్ బిల్డింగ్ అమ్మబడును. ✆ 98667 84571.

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి, J.N.రోడ్ దగ్గరలో N/F, (G+2) 3 ఫ్లోర్లు, మున్సిపల్ అప్రూవ్డ్ అందమైన బిల్డింగ్ అమ్మకమునకు కలదు. Contact Cell: 86 39 86 81 73.

RJY, రైల్వేస్టేషన్ దగ్గర ధవళేశ్వరం లక్ష్మీనరసింహనగర్‌లో E/N కార్నర్ 110 చ॥గ॥ల్లో G+1 న్యూ బిల్డింగ్, 90 చ॥గ॥ల్లో G+1 న్యూ బిల్డింగ్ అమ్మబడును. Cell: 91335 45699, 99510 29946.

రాజమండ్రి, షెల్టన్ హోటల్ దగ్గర ఈస్ట్ ఫేసింగ్ 124 చదరపు గజాలు 3 ఫ్లోర్లు బిల్డింగ్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి: 77996 21242/ 70755 53377.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బుకు వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

RAJAMAHENDRAVARAM RURAL

బొమ్మూరు ప్రాంతంలో ... ✆ 99888 ...

RAJANAGARAM

2 ఎకరాల 80 సెంట్ల పొలం అమ్మకమునకు కలదు. ... G.ఎర్రంపాలెం గ్రామంలో ... ✆ 96666 68598.

రాజమండ్రి దగ్గర ... 50 సెంట్లు తోట & 19 సెంట్లు తోట అమ్మకం. ✆ 73311 24579.

RAMACHANDRAPURAM

రామచంద్రపురం మండలం, వెల్ల గ్రామంలో రెండు ఎకరముల ... అమ్మకమునకు కలదు. సంప్రదించండి: ✆ 96184 10000.

GENERAL

RJY, Konthamuru W/F 92, Kolamuru E/F 183, E/F 145, N/F 145 Sq. Y. GUDA Approved Individual Builds. & Car Parking Reacy for Sale. ✆ 97051 07150/ 91338 07442.

పిఠాపురం, మాధవపురం రోడ్డులో BSNL Office దగ్గర 6 సెంట్ల భూమిలో నిర్మించిన గ్రూప్‌హౌస్‌లో 7 Portions 2 BHK 2 Houses, 1 BHK 5 Houses అమ్మకమునకు కలదు. అద్దె ఆదాయం నెలకు 30 వేలు వస్తుంది. Cont: ✆ 91 33 58 01 00, 70 75 75 88 86.

రాజమండ్రిలో RUDA Layoutలో 150 చ॥గ॥, 2 BHK ఇల్లు కేవలం 33 లక్షలు ★ ★ కొవ్వూరు ఊరులో Ruda Layoutలో గజం 9999/-, 90% బ్యాంకు లోన్ సదుపాయం కలదు. ✆ 94913 17063.

కాకినాడ రాయుడుపాలెం, శ్రీరామ్‌నగర్, రోడ్ నెం.3, డోర్ నెం.2-13/2, 156 చ॥గ॥లలో G+1 W/F ఇండిపెండెంట్ బిల్డింగ్ అన్ని వసతులతో అమ్మకానకు కలదు. PH: 9014722455, 9391866665.

ధవళేశ్వరం, రాజమండ్రి రూరల్, గొల్లవీధిలో 90 చ॥గ॥ల W/F గ్రౌండ్ ఫ్లోర్ & 1 ఫ్లోర్ బిల్డింగ్ అమ్మకం. జి.ఎస్.మూర్తి. సెల్: 95732 50907.

LAND FOR SALE

KAKINADA RURAL

కాకినాడ నుండి జగ్గంపేట మెయిన్‌రోడ్డుని ఆనుకొని కాత్రావులపల్లి గ్రామం నందు 3 ఎకరముల 15 సెంట్ల మెరక భూమి అమ్మకమునకు కలదు. సంప్ర: ✆ 99633 24555.

MANDAPETA

మండపేటలో 80 అ॥ల రోడ్‌కి చేర్చి ఈస్ట్ ఫేసింగ్ 1 ఎకరం 20 సెంట్లు పొలం కళ్యాణ మండపాలకి, కమర్షియల్ బిజినెస్‌కి ఉపయోగపడేది మరియు 6 సెంట్లు స్థలం అమ్మకం. సెల్: 96521 70553.

అమ్మకము. Cont: 95531 15350.

తూ॥గో॥జిల్లా నల్లజర్ల మం॥ పోతవరం గ్రామంలో 4 ఎ॥ 80 సెం॥ లేత పామాయిల్ భూమి & కొయ్యలగూడెం మం॥ పొంగుటూరులో కొయ్యలగూడెం రోడ్‌ను ఆనుకొని 2 ఎ॥ 09 సెం॥ కొబ్బరితోట అమ్మకము. Cont: 98494 38306.

తుని దగ్గర 45 ఎకరాలు పామాయిల్ మొక్కలు పొలం ఎకరం 21L. జగ్గంపేట దగ్గరలో D-ఫార్మ్ ల్యాండ్ 60 Ac & 20 Acs 17 లక్షలు ఎకరా. కొత్తగా నిర్మాణం అవ్వబోతున్న మా అపార్ట్‌మెంట్స్ 1 BHK 18L & 2 BHK 42L. రాజమండ్రి సిటీ, అమలాపురం టౌన్, భీమవరం టౌన్, తణుకు టౌన్. రాగాన్ బిల్డర్స్. Rjy, 95733 53388, 93462 36485.

పొలం అమ్మకం: రామచంద్రపురంనకు 9 కి.మీ., వేళంగికి 10 కి.మీ., మండపేటకు 22 కి.మీ., యానాంకు 22 కి.మీ., కాకినాడకు 24 కి.మీ. దగ్గరగా 8 ఎకరములు ఏకఖండి పొలం అమ్మకమునకు కలదు. ✆ 98481 33799.

తిరుపతి జిల్లా ఓజిలి మండలం ఆర్మేనుపాడు గ్రామంలో 133 ఎకరముల పండ్ల తోట అమ్మకమునకు కలదు. సంప్ర॥ ✆ 94401 83778.

నిడదవోలు మండలం, సమిశ్రగూడెం నుండి అట్లపాడు వెళ్లేరోడ్‌లో 1.32 1/2 ఎకరం మరియు తాడేపల్లిగూడెం మండలం, ఆరుళ్ళ గ్రామంలో మరంపల్లి రైల్వేగేట్ దగ్గర 1 ఎకరం 1 సెంటు మరియు 26 సెంట్లు వ్యవసాయ భూమి అమ్మకం. ✆ 96763 66695.

PLOT FOR SALE

AMALAPURAM

అమలాపురం, పేరూరుపేట, Y.జంక్షన్‌లో అల్లవరం రోడ్లో ఐదున్నర సెంట్లు స్థలం అమ్మకంకు కలదు. Contact: 98495 66647, 77020 97293.

KAKINADA CITY

కాకినాడ, బాలాత్రిపుర సుందరి గుడి ప్రక్కన 111 చ॥గ॥ల (46.6'x21.6') తూర్పు ఫేసింగ్ స్థలం పోష్ లొకాలిటీ నందు క్లియర్ టైటిల్‌తో అమ్మబడును. ✆ 80742 34457, 94371 09558.

కాకినాడ దగ్గర, మాధవపట్నం బ్రిడ్జి దగ్గరలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడి ఎదురు వీధిలో 223 చ॥గ॥ (33x60) N/F, W/F స్థలములు అమ్మకం. ✆ 97044 24777, 91542 28777.

కాకినాడ, గాంధీనగర్, అయ్యర్ హోటల్ ప్రక్క వీధిలో 30x51 (170 గ॥లు) కొలతలు గల ఖాళీ స్థలం అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. ✆ 98486 91545, 94927 76409.

KAKINADA RURAL

కాకినాడ స్మార్ట్‌సిటీ పెనుగుదురు వంతెన దగ్గర, సంధ్య ఫిజియోథెరపి కాలేజీ ఎదురుగా 6 ఎకరాల న్యూ వెంచర్‌లో KAUDA అప్రూవ్ లేఅవుట్‌లో ఇండ్ల స్థలములు అమ్మకం (డ్రైనేజి, కరెంట్, 40 అ॥ల రోడ్లు, చిల్డ్రన్స్ ప్లే ఏరియా, వాటర్ పైప్‌లైన్ సౌకర్యాలతో) ✆ 73998 99799, 95532 44452.

మాధవపట్నం-రామేశ్వరం 60 అ॥రోడ్డుకి చేర్చి (కొత్త బైపాస్‌కు 0.5 Kmలో) 343 గజాల పడమర ఫేసింగ్ స్థలం అమ్మబడును. ✆ 98667 84571, 90597 31168.

కాకినాడ, వాకలపూడి, రామకృష్ణనగర్ రోడ్డు నెంబర్-7, సిమెంట్ రోడ్డు 30 అడుగులు, W/F 240 చ॥గ॥ (36x60) 1 గజం 13,000. లోన్ సదుపాయం కలదు. ✆ 89788 73030/ 63019 88983.

దసరా శుభాకాంక్షలతో అతితక్కువ ధరలకే పండూరు నందు ఇంటి స్థలములు & వాకలపూడి నందు W/F 304 చ॥గ॥ స్థలము, W/F న్యూ బిల్డింగ్ అమ్మకమునకు కలవు. ✆ 80746 49433.

Kakinada Smart Cityకి అతిదగ్గరలో ADB రోడ్ Jewel City Phase-1 East Face Plot No.262, 161.33 చ॥గ॥ (33x44) స్థలం అమ్మకమునకు కలదు. ✆ 76758 73266, 94924 34970.

PEDDAPURAM

సామర్లకోట బళ్ళ మార్కెట్ ప్రాంతంలో డోర్ నెం.6-8-42, పునుగువారి వీధిలో 17000 చ॥గ॥ ఖాళీస్థలం అమ్మకమునకు ఉన్నది. ఆసక్తిగలవారు క్రింద నెంబరుకు సంప్రదించగలరు. ✆ 99896 91968.

RAJAMAHENDRAVARAM CITY

Hyd Future City HMDA/ DTCP & RERA Approved Srisailam & Sagar & Vijayawada Highway facing plots available ✆ 96661 82301.

కమర్షియల్ స్థలం అమ్మకం. రాజమండ్రి మెయిన్‌బజార్, టౌన్‌హాల్ రోడ్‌లో, శోభా హోటల్ షాపీ ఎదురుగా సుమారు 250 చ॥గ॥, 30 అడుగుల మెయిన్‌రోడ్ ఫేసింగ్‌తో. Cont: ✆ 98483 76343.

రాజమండ్రి ప్రైమ్ ఏరియాలో హోటల్ షెల్టన్ దగ్గరలో 655 గ॥, మోరంపూడి గొడౌన్ లేఔట్‌లో 150 గ॥ అమ్మబడును/ డెవలప్‌మెంట్‌కి ఇవ్వబడును. డైరెక్ట్ పార్టీ సం: 88970 50728.

రాజమండ్రి పేపర్‌మిల్ దాటాక మల్లయ్యపేట దగ్గర ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వెనుక 258 చ॥గ॥ల స్థలం అమ్మబడును. ✆ 83320 05084, 90000 54334.

RAJAMAHENDRAVARAM RURAL

కోరుకొండలో ఇల్లు కట్టుకొనుటకు రెడీగా ఈస్ట్‌ఫేసింగ్ ప్లాట్స్ కలవు. 140 గజాల స్థలం 10 లక్షలు మాత్రమే. కరెంటు, వాటర్, డ్రైనేజీ 40 అడుగుల రోడ్ కలదు. ✆ 9493222215.

రాజమండ్రి రూరల్, రాజవోలులో కమర్షియల్‌గా ఉపయోగపడే 3 సెంట్లు స్థలము తూర్పు ఫేసింగ్ అమ్మబడును. ✆ 95154 11588.

RJY, కొంతమూరు పప్పుల మిల్లు పక్కన 800 చ॥గ॥ల 3 బిట్లు మెయిన్‌రోడ్‌కి చేర్చి మొదట వీధిలో అమ్మకమునకు లేదా డెవలప్‌మెంట్‌కి కలవు. (నో బ్రోకర్స్). Cont: 98858 55889.

RAJANAGARAM

DTCP Plots Sale at ADB రోడ్, Near ADB Road, Elakolanu. ★ E/F Buildings Sale at ADB Road Facing Venture, Rajanagaram, Rajahmundry. ✆ 96408 99117.

TUNI

తునిలో GNT రోడ్డుకు 100 అ॥ రోడ్డు అనుకొని ఉన్న 1000 చ॥గ॥ కమర్షియల్ స్థలం హోటల్స్, హాస్పిటల్స్‌కు అనువైనది అమ్మబడును. Cont: ✆ 92478 78730, 929200 8889.

GENERAL

Ramanayyapeta Bote Club back side South Facing 996 Sq.Y for sale at Kakinada Town. Cont : 9502888549, 9440576925.

*** దసరా 5 డేస్ ఆఫర్, 3 లక్షలకే విశాఖపట్నం మున్సిపాలిటీ వార్డులో ఇళ్ళు కట్టుకునేలా స్థలం, EMI కలదు. ✆ 7386414017, 7093632399.

నిడదవోలు- పాటిమీద మజీద్ ఖాన్ స్ట్రీట్‌లో ఇళ్ళ మధ్య బిల్డింగ్, షెడ్ నెలకు రూ.8,500/- అద్దె వస్తున్న 192 చ॥గ॥లలోని స్థలము అమ్మబడును. Contact: 95021 74273.

నిడదవోలు మండలం, సమిశ్రగూడెం నుండి D.ముప్పవరం రోడ్డునకు చేర్చి నందిబొమ్మ దగ్గర 177.5 చ॥గ॥ స్థలం అమ్మకము. ✆ 96763 66695.

నిడదవోలు, గాంధీనగర్ లయన్స్ కంటి ఆసుపత్రి రోడ్ సూర్య రెసిడెన్సీ నందు డబుల్ బెడ్‌రూం ఫ్లాట్ E/F 1st Floor అమ్మకమునకు కలదు. Contact No. 94410 37735.

RJY-కొంతమూరు, రాజరాజేశ్వరి గుడి దగ్గరలో E/F 120, S&W కార్నర్ 110 చ॥గ॥ రెసిడెన్షియల్ ఏరియాలో స్థలములు అమ్మకం. Cell: 93916 28686/ 80191 32688.

WANTED

GENERAL

Wanted Site of 400 to 600 SqYds in and Around Prakash Nagar / Dhanavaipeta / Rajahmundry at Low Cost Educational Institution. ✆ 9491606933, 8331888327.

TO LET

Spacious 3BHK Flat for Rent. West Face- 3rd Floor, Ganga Bhavani Apt, Lalitha Nagar 4th Street, Rajahmundry. Lift & Car Parking Available. ✆ 9849245746.

రాజమండ్రి J.N.రోడ్, వాకర్స్‌రోడ్, 1వ వీధి, JMK రెసిడెన్సీలో అద్దెకు 3 BHK Luxury ఫ్లాట్, W/F, 1st ఫ్లోర్, పూజ గది, లిఫ్ట్ జనరేటర్, మున్సిపల్ వాటర్. Cont: 93955 32032.

COMMERCIAL

కమర్షియల్‌గా అద్దెకు. మెయిన్ బజార్ టౌన్ హాల్ రోడ్‌లో, Opp శోభా హోటల్ షాపీ, 2 రోడ్స్ కార్నర్‌లో 1st ఫ్లోర్ 2200 Sft. కలిపి/ విడిగా గానీ. 65000/-. Cont: 91484 52699, 98483 76343.

ముమ్మిడివరం, కొమ్మనపల్లి ★హైవే ఫేసింగ్ ★ కమర్షియల్ బిల్డింగ్ బ్యాంకులకు, హాస్పిటల్, ఆఫీసులకు, సెల్ టవర్లకు, హోర్డింగులకు అద్దెకు కలదు. ✆ 98487 23316.

రాజమండ్రి SVG మార్కెట్ Complex, Opp. RTC Bus Complex, 900 Sq. Ft. (1st Floor), 450 Sq. Ft. (Grd. Floor) షాపులు అద్దెకు కలవు. Contact: 94415 94134.

Rjy కోటిపల్లి బస్టాండ్, శివాలయం వీధిలో గ్రౌండ్ ఫ్లోర్ 1100 చ॥గల బిల్డింగ్ బ్యాంకులు, బ్రాండెడ్ వ్యాపార సంస్థలు, సెలూన్, ఫైనాన్స్ కంపెనీలకు షోరూం అద్దెకు ఇవ్వబడును. ✆ 85550 24996.

రాజమండ్రి, దానవాయిపేట, చిన్నగాంధీ బొమ్మ వీధిలో 1st ఫ్లోర్ సుమారు 1700 Sft. బ్యాంకులకు, ఆఫీసులకు అనువుగా పార్కింగ్‌తో అద్దెకు కలదు. Cont: 93932 22082.

JOBS

Wanted General Manager Operations Manager Good Packages available send CV or Contact: 7032661722.

Required Computer Operator with MS Office knowledge to work in a Distribution Firm in Rajahmundry. Cont: 9 am to 6 pm, ✆ 95507 32122.

Wanted Qualified MBA Graduates for Manager Posts, Operation Theatre Assistants, Sales Manager, Pharmacist, Security Guard in Rajahmundry. ✆ 70130 90264.

మా బ్యాంకింగ్ రిటైల్ Asst. లో పనిచేయుటకు డాక్యుమెంట్స్ కలెక్షన్ మేనేజర్స్- 20, టెలికాలర్స్- 30, ప్రోసెసింగ్ మేనేజర్స్- 20, బ్రాంచి మేనేజర్స్- 5, రిక్రూట్‌మెంట్ మేనేజర్స్, రిసెప్షనిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్స్, డ్రైవర్స్ వ॥ 23 సం॥లోపు M/F కావలెను. జీతం: 20K-30K, భోజన, వసతి కలదు. ఫోన్ 8639843342.

లేడీ కంప్యూటర్/ ఆఫీసు అసిస్టెంట్ కావలెను. రామకృష్ణ ఎలక్ట్రికల్ వర్క్స్ ప్రై. లి. నందు ఇంగ్లీషు డ్రాఫ్టింగ్ చేయగల 3 సం॥లు ఆఫీసు అనుభవం గల లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. (వివాహిత స్త్రీలకు ప్రాధాన్యము). Qul: B.Tech/ BCA/ Polytechnic DCCP. సం: Opp. బోట్‌క్లబ్, కాకినాడ-3, Email id: rkelecworks2003@yahoo.co.in

శ్రీ గిరిధారి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన అకౌంటెంట్-2 (Tally), మార్కెటింగ్ మేనేజర్స్-2 మరియు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్-5 కావలెను. Ph: 80991 91919.

సుబ్బయ్య హోంకేర్ సర్వీస్ Hyd లో శ్రీమంతుల ఇండ్లలో ముసలి వారికి సేవచేయుటకు, ఇంటి/ వంటపని, పిల్లలను చూసుకొనుటకు స్త్రీ/పు కావలెను. భో+వ+ జీతం 16-18 వేలు. ✆ 9059654333, 9059754333.

శ్రీనివాస హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. Hyd. లో. ✆ 6301330889, 6300799407.

Hyd లో పనిచేయడానికి వెజ్/ నాన్‌వెజ్ మాస్టర్లు (జీ: 25 వేలు) కటింగ్ మాస్టర్ (జీ: 15 వేలు) హెల్పర్లు భార్యాభర్తలు (జీ: 23 వేలు) కావలెను. ఫ్రీ రూం, భోజనం. మైథిలీ క్యాటరింగ్. 9493931224, 7386951320.

కాకినాడలో కల్పన మిల్క్ షేక్ జ్యూస్ & టీ సెంటర్ నందు "క్యాషియర్" & పార్ట్/ ఫుల్‌టైమ్ పనిచేయుటకు యువతి, యువకులు కావలెను. కల్పన సెంటర్, సినిమా రోడ్, ✆ 93912 36199.

హరేకృష్ణ హోంకేర్. విజయవాడ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 13K. ✆ 96405 28899, 96406 48899.

RJY, ఇన్నీసుపేట, విష్ణు గ్రాండ్ లాడ్జి నందు పనిచేయుటకు మేనేజర్స్ (12 వేలు), రూమ్ బోయ్స్ (10 వేలు) కావలెను. 12 గం॥ డ్యూటీ, హిందీ, ఇంగ్లీషు తెలిసిన రిటైర్ అయిన వారికి ప్రాధాన్యత. సం: 63018 88843.

రాజు న్యూరో హాస్పిటల్, రాజమండ్రి నందు పనిచేయుటకు ★ 2D ECHO టెక్నీషియన్-1 ★ నర్సింగ్ స్టాఫ్-3, ★ బిల్లింగ్ ఎగ్జిక్యూటివ్స్-2 కావలెను. ✆ 98853 96111.

వైజాగ్ లేడీస్ హాస్టల్ నందు వంట పని చేయుటకు వంట పనివారు ఫ్యామిలీ గాని, విడిగా గాని కావలెను. (ఆల్‌రౌండర్) మరియు హాస్టల్ వార్డెన్ కావలెను. Cont: 94934 90100.

రాజమండ్రి మరియు తణుకు ఏరియాలలో ప్రముఖ 2 వీలర్ ఫైనాన్స్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన Collection Executives కావలెను. Contact No. 81219 70939, 78160 77337.

రాజమండ్రిలో గల కోస్టల్ కార్డియాక్ & మెటర్నిటి సెంటర్ (Dr. బొమ్మిరెడ్డి సుధ గారు) హాస్పిటల్, దానవాయిపేట నందు పనిచేయుటకు అనుభవం గల ANM, GNM, జెనిక్ నర్సులు కావలెను. Ph. No. 0883-2441133/ 98668 41423.

RJY, KKDలలో ప్రముఖ టాయ్స్ షోరూం నందు టాయ్స్ రిపేరు చేయుటకు ITI ఎలక్ట్రానిక్స్ గల టెక్నీషియన్స్ కావలెను. (పార్ట్/ ఫుల్ టైం). Cont: ✆ 91820 02048.

KKD, RJY ప్రముఖ టాయ్స్ షోరూం నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్, సేల్స్‌బాయ్స్, క్యాషియర్స్, మేనేజర్స్ (F) కావలెను. ✆ 70751 84555.

ACCOUNTING

సీనియర్ అకౌంటెంట్ దగ్గర వర్క్ చేయుటకు అసిస్టెంట్ అకౌంటెంట్స్ కావలెను. Qlf: డిగ్రీ & టాలీ, కంప్యూటర్ బేసిక్ నాలెడ్జి, రాజమండ్రి లోకల్‌లో ఉన్న ఫ్రెషర్స్‌కి ప్రాధాన్యత. ✆ 99664 38377.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5.25 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

ఈతరం

youthpage@eenadu.in

పండగ వేళ.. స్టైల్ దండిగా!



కుర్రకారంటే.. సొగసరులు, సోగ్గాళ్లు... వాళ్ల స్టైల్‌కి మరిన్ని మెరుపులద్దే సందర్భాలు వచ్చేశాయి! కాకపోతే ఈసారి సంప్రదాయంతో చెలరేగిపోవాలి. ఇప్పుడు చెప్పబోతున్నది దసరా, దీపావళి గురించి అని మీకీపాటికే అర్థమై ఉంటుందిగా! చక్కనమ్మలూ, చక్కనయ్యలూ.. అయితే పదండి.. ఈ పండగల వేళ ఎలా మెరిసిపోవాలో తెలుసుకుందాం..

పండగని శ్రద్ధగా జరిపించేది పెద్దలైతే.. సందడి మాత్రం యూత్‌దే. ఆధునికతకు అంబాసిడర్‌లు అయిన జనరేషన్ జడ్ ఆ వేళ మాత్రం బుద్ధిమంతుల్లా సంప్రదాయ దుస్తుల్లో ఒదిగిపోతారు. అమ్మాయిలు పట్టు పావడాలు, చీరకట్టులో ముస్తాబైతే.. అబ్బాయిలు పంచెకట్టుకి జై కొడుతుంటారు. మరి ఈసారి దసరా, దీపావళికి డబుల్ ధమాకాలా వెలిగిపోవాలంటే ఈ సొగసు సూత్రాలు పాటించాల్సిందే.

అమ్మాయిలు సంప్రదాయంగా..

టీనేజీ, కాలేజీ అమ్మాయిల నుంచి ప్రౌఢల వరకు పండగ వేళ ఆ కళ ఉట్టి పడటానికి పట్టుచీరలకే ఓటేస్తుంటారు. ఆ పట్టులో వాళ్లు కోరినన్ని రకాలు ఉండనే ఉంటాయి. ఎరుపు, ఆకుపచ్చ, పసుపు.. ఇలాంటి వర్ణాల చీరలకు జతగా క్లాసిక్ రవికెలు ధరించి, వాటికి తగ్గట్టుగా ఆభరణాలు వేసుకుంటే మహాలక్ష్మిలా మెరిసిపోవడం ఖాయం. సౌకర్యంగా ఉండాలి.. స్టైల్‌గా కనిపించాలి.. సంప్రదాయం అనిపించుకోవాలి అని భావించే చక్కనమ్మలు అనార్కలీ సూట్‌కి ఓటేయొచ్చు. వీటికి కాస్త ఎంబ్రాయిడరీ తళుకులు అద్దితే పండగవేళ అందరి చూపూ మీపైనే పడుతుంది. అందులోనూ ఎరుపు, ఆరెంజ్, రాయల్ బ్లూ రంగులైతే మరింత హుందాగా ఉంటాయి. అన్నట్టు ఈ స్టైల్‌కి జుంకాలు పెట్టుకుంటే కాంబినేషన్ అదిరిపోతుంది. సంప్రదాయం, సౌకర్యం రెండూ ఉండాలి అని భావించే భామలు కుర్తాలు ఎంచుకోవచ్చు.

ఈ సమయంలో క్రిస్ప్, ఫ్లేర్డ్, గౌనులా పొడవాటివి ధరిస్తే అందంగా, హుందాగా ఉంటాయి. వీటికి జతగా పలాజో ప్యాంట్లు, రంగురంగుల దుపట్టాలు వేశారంటే పండగని ఒంటికి చుట్టుకున్నట్టే ఉంటుంది. సందడితో పండగకి వన్నె తెచ్చే పడుచు ప్రాయులకు లెహెంగా, చోళీ మంచి ఎంపిక. అచ్చ తెలుగు అమ్మాయిలకైతే లంగా, ఓణీలు ఫేవరిట్. అందులోనూ ఎంబ్రాయిడరీ చేసినవైతే సంప్రదాయ సింగారంలా ఉంటాయి. మరింత రిచ్‌గా కనిపించాలనుకుంటే గాగ్రా చోళీలు ఎంచుకోవచ్చు. ఈ స్టైల్ దుస్తులతోపాటు ముత్యాల హారాలు, వరుసల నెక్లెస్‌లు, స్టేట్‌మెంట్ చెవిరింగులు, పెద్ద పరిమాణంలో ఉండే కఫ్‌లు, దండ కడియాలు ధరిస్తే సొగసులకు నిండుదనం వస్తుంది.



అబ్బాయిల రాజసం..

అమ్మాయిలతో పోలిస్తే అబ్బాయిలకు ఫెస్టివల్ వార్డ్‌రోబ్‌ని రకరకాల స్టైల్స్‌తో నింపేయడానికి అవకాశం తక్కువే. అయినా ఉన్నవాటితో ప్రయోగాలు చేస్తూ ఎంచక్కా 'దసరా వచ్చిందయ్యా.. సరదా తెచ్చిందయ్యా..' అంటూ పాడుకోవచ్చు. పండగ అనగానే ప్రతి కుర్రాడికీ గుర్తొచ్చేది కుర్తా పైజమాలే. వీటిపై నెహ్రూ కోట్ ధరించారంటే దీపావళి మతాబులా వెలిగిపోవచ్చు. పైగా ఇవి సంప్రదాయానికి ప్రతీక. ధోతీ ప్యాంట్లు సైతం పండగలు, శుభకార్యాల్లో మగానుభావుల ఎంపికలో ముందుంటున్నాయి. టీనేజీ కుర్రాళ్ల నుంచి మధ్య వయస్కులదాకా ఎవరైనా వీటితో ముస్తాబు కావచ్చు. సాధారణంగా పెళ్లిళ్లలో ఎక్కువగా ధరించే షేర్వాణీలను ఈ దసరా, దీపావళికి కూడా వేసుకుంటే రాజసం ఉట్టిపడుతుంది. ఇందులోనూ ఎంబ్రాయిడరీ చేసినవైతే మరింత రిచ్‌గా కనిపిస్తాయి. వీటికి జతగా లేత రంగు బాటమ్‌వేర్ ధరించారంటే ఆకర్షణ రెట్టింపవుతుంది. ఫ్యాబ్రిక్ విషయానికొస్తే అమ్మాయి, అబ్బాయి అనే తేడా లేకుండా.. ఎవరైనా సిల్క్, కాటన్, చిఫాన్, జార్జెట్‌ని ట్రై చేయొచ్చు. కొట్టొచ్చినట్టు కనిపించాలంటే మాత్రం ముదురు వర్ణాలను ఎంచుకొమ్మని ఫ్యాషన్ గురూలు చెబుతున్నారు.

ప్రయోగాలకు బోలెడు అవకాశాలు

దసరా, దీపావళి పండగలంటే మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు. ఈ సమయంలోనూ స్టైల్‌తో ఎన్నో ప్రయోగాలు చేయొచ్చు. సిల్క్, ఖాదీ, కలంకారీ, చేనేత కాటన్ ఫ్యాబ్రిక్ అనువుగా ఉంటాయి. వీటితో సౌకర్యం, హుందాతనం రెండూనూ. రెడ్, పికాక్ బ్లూ/గ్రీన్, రాయల్ బ్లూ రంగులు సొగసుల్ని ద్విగుణీకృతం చేస్తాయి. అమ్మాయిలకు పట్టు చీరలు, కుర్తీలు ఎవర్‌గ్రీన్ స్టైల్. ధోతీ లుక్, లాంగ్ కుర్తాలు లేదా కుర్తాలకు జతగా మోజరీలను అబ్బాయిలు వేసుకోవచ్చు. మెటల్ లేదా లెదర్ స్ట్రాప్ వాచీలు ధరిస్తే హుందాగా కనిపిస్తారు.

– షణ్మిత, ఫ్యాషన్ డిజైనర్

థియేటర్‌లో.. హీరోల్లా..!

హీరో తెరపై విలన్‌తో ఫైటింగ్ చేస్తుంటే.. మనమే అతడ్ని చితక్కొడుతున్నట్టు సీట్లో ఎగిరెగిరి పడతాం. హీరోయిన్‌తో డ్యూయెట్ పాడుతుంటే.. ఆ స్థానంలో మనల్ని ఊహించుకొని మెలికలు తిరిగిపోతుంటాం. ఈలలు, చప్పట్లు.. అబ్బో మనం ప్రేక్షకుడు అన్న సంగతి మర్చిపోయి థియేటర్‌లోనే నవరసాలూ పండిస్తాం. సినిమాలో హీరో తన పాత్రలో లీనం అవుతాడో, లేదో తెలియదుగానీ ప్రేక్షకుడిగా అన్నీ రక్తి కట్టిస్తాం. అంతవరకు ఓకే! అది శ్రుతి మించితేనే వస్తుంది చిక్కంతా. అలా జరిగినప్పుడు 'మేం సినిమా చూడాలా.. మీ చిందుల్ని వీక్షించాలా?' అని చిరాకు పడుతుంటారు మిగతా ప్రేక్షకులు. అందుకే మన భావావేశం ఇతరుల ఆక్రోశానికి గురి కాకుండా ఉండాలంటే 'థియేటర్ ఎటికెట్' పాటించాలి. అంటే 'రేసుగుర్రం' సినిమాలో శ్రుతీ హాసన్‌లా భావోద్వేగాలను మనసులోనే అణచుకొమ్మని కాదుగానీ.. చుట్టూ వందలమంది ఉన్నారని గుర్తుంచుకొని, వాళ్ల ఫీలింగ్స్‌ని అర్థం చేసుకొని ప్రవర్తిస్తే చాలు. హాలులో లైట్లు ఆర్పేసినా, టైటిల్స్ మొదలైనా.. కొందరు పక్కవాళ్లతో ముచ్చట్లు ఆపరు. ఇంకొందరైతే శుభం కార్డు పడ్డా.. ఆ కబుర్లకు ఎండ్ కార్డు వేయరు. ఆ మాత్రం దానికి థియేటర్‌దాకా వెళ్లడం ఎందుకు? జోరీగలా పక్కవాళ్లకు ఇబ్బంది కలిగించడం ఎందుకు?



ఇంతేనా.. ముందు సీట్లపై కాళ్లు పెట్టడం, సెల్‌ఫోన్లో పెద్దగా మాట్లాడటం, పదేపదే లేచి అటూఇటూ తిరగడం.. వీటినే హీరోయిజంగా భావిస్తుంటారు కొందరు. తిన్నా, మాట్లాడినా అతి శబ్దమే ఇంకొందరు. 'పక్కవాళ్లకి ఇబ్బంది కలుగుతుందనే కామన్‌సెన్స్ కూడా ఉండదు' అని ఎంతమంది అనుకుంటారో! 'ఈ చేష్టలు కేవలం సినిమా చూడటమే కాదు. సమాజం పట్ల మనకున్న దృక్పథాన్ని తెలియజేస్తుంది' అంటారు మానసిక నిపుణులు. ఇతరుల ఫీలింగ్స్‌ని అర్థం చేసుకోలేకపోవడం, భావోద్వేగాలపై నియంత్రణ లేకపోవడం ఈ తరహా ప్రవర్తనకు కారణం అవుతుందంటారు. సమయానికి థియేటర్‌కి చేరుకోవడం, సెల్‌ఫోన్ మ్యూట్‌లో పెట్టుకోవడం, సినిమా ఆడుతున్న సమయంలో మాట్లాడకపోవడం, చాటింగ్ చేయకపోవడం, ఇతరులకు ఇబ్బంది కలగకుండా ప్రవర్తించడం.. ఇవి పాటిస్తే మీకే కాదు.. పక్కవాళ్లకీ సినిమా చూసిన అనుభూతి కలుగుతుంది.

ఈఫిల్ టవరే.. భాగస్వామి!

'మనుషులు అర్థం చేసుకోవడానికి మాది మామూలు ప్రేమ కాదు.. అగ్నిలాగ స్వచ్ఛమైనది...' అంటున్నారు కొందరు. అలాగని ఆ ప్రేమను గుండెల్లోనే దాచుకోలేదు. ఇష్టప్రకారం పెళ్లాడి ఒక్కటయ్యారు. ఇంతకీ వాళ్లు ఎవర్ని ప్రేమించారు? ఎలా పెళ్లాడారో తెలుసుకుంటే అవాక్కవ్వడం ఖాయం.



- ఎరికా లాబ్రీ అనే అమ్మడు పారిస్‌లోని ఈఫిల్ టవర్‌ని పెళ్లాడింది. పెళ్లికూతురిలా ముస్తాబై వచ్చి, తన దుపట్టాని టవర్‌లోని ఒక ఇనుప దిమ్మెకు చుట్టి సంప్రదాయబద్ధంగా పెళ్లాడింది. ఆ తర్వాత గాఢంగా ఓ ముద్దు కూడా పెట్టేసింది.
- అరోన్ చెర్వెనాక్ తన ఐఫోన్ వెనక వైపు ఒక బంగారు ఉంగరాన్ని అతికించి, దాన్ని తన వేలికి తొడుక్కొని పెళ్లి అయ్యిందనిపించాడు.
- మీర్వోన్ రోచా మోరాస్ అనే సుందరాంగి ఒక అందగాడి బొమ్మని వివాహం చేసుకుంది. 'ప్రాణం లేని బొమ్మకి మనుషుల్లా మోసం చేయడం తెలియదు. అందుకే దాన్ని నా భాగస్వామిగా చేసుకుంటున్నా' అంది. ఆ బొమ్మకి తన గుండెల్లోనే కాదు.. పడకగదిలోనూ స్థానం ఇచ్చింది రోచా.
- ఒక చెట్టుని పెళ్లికూతురిలా ముస్తాబు చేసి, బ్యాండు మేళంతో వేడుక చేస్తూ మరీ పెళ్లాడాడు రిచర్డ్ టోరెస్. చెట్టు కన్నా నిస్వార్థంగా తనకేదీ కనిపించలేదని అలా చేశాడట.

మట్టి వాసన.. మళ్లీ చూద్దామా?

ఎప్పుడెప్పుడు వీకెండ్ వస్తుందా.. ఎప్పుడెప్పుడు సెలవులు దొరుకుతాయా అని ఉద్యోగులు, కాలేజీ కుర్రోళ్లు ఎదురుచూస్తుంటారు. ఒకేలాంటివి కాకుండా విభిన్నంగా ఉండేలా కొత్త కొత్త ప్రదేశాల కోసం నెట్టింట జల్లెడ పడుతుంటారు. ఆ కోవలో తాజాగా యూత్ ఫేవరిట్ డెస్టినేషన్‌గా మారింది అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు సమీపంలోని 'దేశీయ ఎకో రిసార్టు'. ఇది పూర్తిగా మట్టితో నిర్మించి, అలికిన గుమ్మాలతో కళకళలాడే చిన్ని చిన్ని నివాసాల సముదాయం. మన్యం వచ్చే పర్యాటకులకు అక్కడి సాధారణ జీవన విధానాన్ని రుచి చూపించాలనే ఆలోచనతో పురీకి చెందిన యుగభ్రత్‌కర్ దీనికి రూపమిచ్చారు. ఈ రిసార్టులోకి అడుగుపెట్టగానే మట్టివాసనలు



మనకు పాత రోజులను గుర్తుచేస్తాయి. పిజ్జాలు, బర్గర్ల వంటి జంక్ ఫుడ్ కాకుండా సేంద్రియ కూరగాయలు, ధాన్యాలతో చేసిన ఆరోగ్యకరమైన భోజనం రారమ్మంటూ ఊరిస్తుంది. అంతేకాదు.. చుట్టుపక్కల గ్రామాల చిన్నారులకు పర్యాటకులతో వివిధ అంశాలపై శిక్షణ కూడా ఇప్పిస్తుంటారు. ఇలా విభిన్నమైన అనుభూతిని పంచుతూ హైదరాబాద్, పుణె తదితర నగరాల నుంచి యువతను ఆకర్షిస్తోంది.

– ఉదయ్, ముంచంగిపుట్టు గ్రామీణం

'సాఫ్ట్'గా పక్కన పెట్టేస్తున్నారు..

సందర్భం

ఓ చేతిలో కూల్‌డ్రింక్, మరో చేతిలో పిజ్జా లేదా బర్గర్, ఆపై ఆధునిక వస్త్రధారణ.. ఇవీ జనరేషన్ జడ్, మిలీనియల్స్ ఆనవాళ్లు. కానీ జంక్‌ఫుడ్, శీతలపానీయాల వాడకాన్ని గణనీయంగా తగ్గిస్తోంది ఇప్పటి యూత్. ఇది 'మింటెల్' అనే సంస్థ చేసిన అధ్యయనంలో తేలిన వాస్తవం. ఈతరం కుర్రకారులో 34 శాతం మంది మెరుగైన జీవనశైలి కోసం సాఫ్ట్‌డ్రింక్స్‌ని పక్కన పెట్టేస్తున్నారట. దాంతో వాటి అమ్మకాలు భారీగా తగ్గిపోతున్నాయి. చేసేదేం లేక ఆఫ్ సీజన్‌లో శీతల పానీయాల సంస్థలు ఎన్నో రాయితీలు ప్రకటిస్తున్నాయి. ఈ కాలం, ఆ కాలం అని తేడా లేకుండా అన్నికాలాల్లో దుమ్ము రేపే అమ్మకాలు కేవలం వేసవిలోనే ఫర్వాలేదన్నట్టుగా ఉంటున్నాయి. 'యువతలో ఎందుకీ మార్పు?' అంటే వాళ్లకి ఆరోగ్య స్పృహ పెరగడమే కారణం. యాడెడ్ షుగర్స్ పదార్థాలు, కూల్‌డ్రింక్స్ వాడకంతో ఊబకాయం, మెటబాలిక్ సిండ్రోమ్, ఇన్సులిన్



రెసిస్టెన్స్, గుండెజబ్బుల అవకాశం ఎక్కువ కావడంతో వాటిని పక్కన పెడుతున్నామని ఈ సర్వేలో యువత స్పష్టం చేశారు. ఆరోగ్య చిట్కాలు, మెరుగైన జీవనశైలి సూత్రాలు చెప్పే ఇన్‌ఫ్లుయెన్సర్లు సైతం కొంతమేర ప్రభావం చూపిస్తున్నారు. దీనికితోడు సాఫ్ట్‌డ్రింక్స్‌కి ప్రత్యామ్నాయాలుగా కొన్ని రెస్టరంట్లు అల్లం ద్రావణం, టానిక్ వాటర్‌లాంటివి అందుబాటులో ఉంచుతున్నాయి. వెరసి, సాఫ్ట్‌డ్రింక్స్‌కి కుర్రజనం సాఫ్ట్‌గా దూరమవుతోంది.

తప్పుడు ధ్రువపత్రాలన్న ఆరోపణలు అవాస్తవం

బాస్కెట్‌బాల్ అసోసియేషన్ వెల్లడి

రామచంద్రపురం, న్యూస్‌టుడే: బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఇన్ ఆంధ్రప్రదేశ్‌పై ఇటీవల కొందరు చేసిన ఆరోపణలన్నీ అవాస్తవాలని రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు టి.చెంగల్రాయనాయుడు, ప్రధాన కార్యదర్శి గన్నమని చక్రవర్తి తీవ్రంగా ఖండించారు. రామచంద్రపురం కృత్తివెంటి పేర్రాజు పంతులు క్రీడా ప్రాంగణంలో దివంగత జీఎంసీ బాలయోగి పేరున నిర్వహిస్తున్న 9వ సబ్ జూనియర్స్ బాలబాలికల బాస్కెట్‌బాల్ పోటీల వేదికపై శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ.. 17 మంది నకిలీ జనన ధ్రువపత్రాలన్న మాటలే అవాస్తవమన్నారు. 2017లో వాటిని పరిశీలించాల్సిన బాధ్యత అప్పటి కార్యదర్శి పిఠాపురానికి చెందిన ఉపేంద్రపై ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన క్రీడాకారుల ధ్రువపత్రాలు నకిలీ అనడం సరికాదని తెలిపారు. 2017-18లో రూ.1.30 లక్షలు దుర్వినియోగం అన్న ఆరోపణలను ఖండించారు. ఆడిట్‌లో రూపాయి తేడా వచ్చినా తదుపరి సంవత్సరం నుంచి బీఎఫ్ఐ అనుమతి ఉండదని గుర్తుచేశారు. ఒక్క ఏడాదే అడ్వాన్స్ ఇచ్చారని, వాటిని క్రీడాకారులకు నిబంధనల ప్రకారం ఖర్చు చేశామన్నారు. రాష్ట్రంలో ఇటువంటి ఆరోపణలు అసోసియేషన్లకు షరా మామూలేనని అన్నారు. ప్రస్తుతం మీడియా ద్వారా వాస్తవాలు చెప్పాలన్న ఉద్దేశంతో సమావేశం ఏర్పాటు చేశామని చెంగల్రాయనాయుడు వెల్లడించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఎస్.సి బోస్, జి.భూషణరావు, ఈసీ సభ్యులు జి.శ్రీనివాసరావు, కె.మురళీమోహన్, జి.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చెంగల్రాయనాయుడు, గన్నమని చక్రవర్తి తదితరులు

హోరాహోరీగా.. 9వ సబ్ జూనియర్స్ బాలబాలికల బాస్కెట్‌బాల్ పోటీలు రెండోరోజు హోరాహోరీగా సాగాయి. 11బాలుర జట్లు, 8 బాలికల జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. 12వ తేదీతో పోటీలు ముగుస్తాయని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నమని చక్రవర్తి తెలిపారు.

సౌదీలో ఉన్న భర్తను కాపాడాలని వినతి

రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: పొట్టకూటి కోసం సౌదీ వెళ్లి, ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తన భర్త సానబోయిన సాయిబాబాను కాపాడి ఇక్కడికి తీసుకువచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రావులపాలెం మండలం లక్ష్మీపోలవరానికి చెందిన తేజశ్రీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేశ్‌లకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆమె ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ సాయిబాబా రెండేళ్ల క్రితం సౌదీ వెళ్లి హెల్పర్‌గా పని చేస్తున్నారని, ఇటీవల తలపై ఇటుక పడటంతో మెదడులోని నరాలు దెబ్బతిన్నాయని తెలిపారు. శస్త్రచికిత్సకు సుమారు రూ.15 లక్షలు ఖర్చవుతుందని అక్కడి వైద్యులు తెలిపారన్నారు. పేద కుటుంబానికి చెందిన తమకు అంత ఖర్చు చేసే స్థోమత లేదని వాపోయారు. ఇప్పటికే కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఎంపీ హరీష్‌మాథుర్, మంత్రి సుభాష్‌లను కలుసుకుని తమ కష్టాలు చెప్పుకొన్నామన్నారు. తన భర్తను స్వదేశానికి రప్పించి వైద్యం అందించి ఆదుకోవాలని ఆమె కోరారు.



మాట్లాడుతున్న బాధితుడి భార్య తేజశ్రీ

వినాయకస్వామికి ఆనందసాగర్ ప్రత్యేక పూజలు

అయినవిల్లి: సిద్ధివినాయక స్వామివారిని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ మోకా ఆనందసాగర్ శుక్రవారం దర్శించుకుని పూజలు చేశారు. ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అర్చకుడు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. నేదునూరు ఎంపీటీసీ సభ్యుడు ఇందుగుల వెంకటరామయ్య, తోట సుబ్బారావు, గుమ్మడి వెంకటేశ్వరరావు, మోర్త సత్తిబాబు, పోతులు వెంకట్రావు పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.



పౌరసరఫరాల సంస్థ డైరెక్టరుకు స్వాగతం పలుకుతున్న తెదేపా నేతలు

యానాంలో క్రీడల శాఖ కార్యదర్శి పర్యటన

యానాం: పుదుచ్చేరి క్రీడల శాఖ కార్యదర్శి అమర్నాథ్ ఆర్ తల్వాడే శుక్రవారం యానాంలో పర్యటించారు. వైఎస్సార్ ఇండోర్ స్టేడియం, జిమ్, ఈతకొలను, బాస్కెట్‌బాల్ కోర్టు, జీఎంసీ బాలయోగి స్టేడియాలను ఆయన తనిఖీచేశారు. స్టేడియంలో సమస్యలను దిల్లీలో పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ఆయనకు వివరించారు. యానాం నుంచి వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను బ్యాడ్మింటన్ క్లబ్ కార్యదర్శి కాపగంటి సుమన్ పరిచయం చేశారు. కార్యక్రమంలో ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్.మునిస్వామి, స్టేడియం ఇన్‌ఛార్జి పాలికి ప్రకాశ్ ఉన్నారు.



అమర్నాథ్ ఆర్ తల్వాడేకు సమస్యలు వివరిస్తున్న మల్లాడి కృష్ణారావు

తీరంలో పర్యాటకుల సందడి

అంతర్వేది బీచ్‌లో శుక్రవారం పర్యాటకుల సందడి నెలకొంది. దసరా సెలవులు కావడంతో అనేక ప్రాంతాల నుంచి సందర్శకులు తరలివచ్చి సముద్ర స్నానాలు చేసి సేదదీరారు. ఆటపాటలతో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. సాగర సంగమ ప్రదేశాన్ని సందర్శించి దీప స్తంభం పైనుంచి తీర అందాలను వీక్షించారు. పిల్లలు, పెద్దలు గుర్రపు స్వారీలు చేస్తూ సందడి చేశారు.

- న్యూస్‌టుడే, సఖినేటిపల్లి



అంతర్వేది బీచ్‌లో పర్యాటకులు



సందర్శకుల గుర్రపు స్వారీ

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	11,500
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	17,500
గటగట	15,500
కొత్తకాయ: గండేరా	16,500
గటగట	14,500
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	14,000-15,000
కొత్త (పచ్చి) కాయ	13,500-14,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	3,750
కిలో	260

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	125-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	213-00
స్కిన్‌లెస్	243-00

రాజోలు
• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం



ఆకట్టుకున్న అమ్మవారి చిత్రం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: దేవీ నవరాత్రి మహోత్సవాల సందర్భంగా మెర్లపాలేనికి చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని సత్యసాయిరమ గీసిన రాజ రాజేశ్వరీదేవి చిత్రం ఆకట్టుకుంటోంది. సంవత్సరంలో ముఖ్యమైన ఉత్సవాలకు సంబంధించి షేడింగ్ పెన్సిల్‌తో చిత్రాలు గీసి అబ్బురపరుస్తోంది.

రావులపాలెంలో ఎమ్మెల్యే ప్రజా దర్బార్ 14న

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద ఈ నెల 14న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మహేష్ తెలిపారు. రావులపాలెం, ఊబలంక, కొమరరాజులంక, రావులపాడు గ్రామస్థులు తమ సమస్యలను అర్జీల రూపంలో అందించవచ్చని చెప్పారు.

రాష్ట్రస్థాయి చదరంగం పోటీలకు ఎంపిక



ఆలమూరు, న్యూస్‌టుడే: జిల్లా చదరంగం సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అమలాపురంలో జరిగిన చదరంగం పోటీల్లో అండర్ 15 బాలబాలికల విభాగాల్లో గెద్దాడ దేవీఅక్షయ ప్రథమ, ఆశ్రయ, పితాని ధాన్యసత్యకార్తీక్ తృతీయ, పితాని సాయిలిఖిత నాలుగో స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని కోచ్ రామ్‌ప్రసాద్ తెలిపారు. 15వ తేదీ నుంచి గుంటూరులో జరగనున్న రాష్ట్రస్థాయి చదరంగం పోటీల్లో వీరు పాల్గొంటారన్నారు.

సంకల్పంతో శ్రీకారం.. ఆకాంక్షలు సాకారం

న్యూస్‌టుడే - మామిడికుదురు, రాజోలు

మహిషాసురుడు అహంకారంతో విర్రవీగి ఆదిపరాశక్తి చేతిలో మట్టికరిచాడు. నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించుకోవాలన్న సంకల్పం మనలో ఉంటే రాక్షసుల వంటి సమస్యలను శక్తియుక్తులతో పరిష్కరించుకోవచ్చు. ఓటు వజ్రాయుధాన్ని ఎక్కుపెట్టి ప్రజారంజక పాలనకు శ్రీకారం చుట్టుకోవడంతో అందరి ఆశలు, ఆశయాలు కార్యాచరణ దిశగా సాకారమవుతున్నాయి. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవడంతోపాటు సహనంతో క్లిష్ట సమస్యలను ఎదుర్కొనే మనోధైర్యంతో ముందడుగు వేస్తే మనలోనూ దుర్గాతత్వం శక్తిమంతంగా మారుతుంది.



పథకాలపై అవగాహన సమావేశంలో మహిళలు (పాత చిత్రం)

సిరుల పంటకు సాంకేతికత..

అధునాతన సాంకేతికత రైతుకు అందుబాటులోకి వస్తోంది. డ్రోన్ల వినియోగం, పొలం పిలుస్తోంది ప్రయోజనకరంగా ఉన్నాయి. సాగునీటి వినియోగదారుల సంఘాలు పునరుజ్జీవం పొందుతున్నాయి. రైతు ధాన్యాన్ని నచ్చిన మిల్లుకే విక్రయించుకునే వెసులుబాటు వచ్చింది. నరేగాతో పండ్ల తోటల పెంపకానికి చేయూత అందుతోంది. రాజోలు నియోజకవర్గంలో సుమారు 36 వేల మంది రైతులు వీటిని అందిపుచ్చుకుని సిరులు పండించే దిశగా సాగుతున్నారు.

మహిళా ప్రగతి వికాసంతో..

నియోజకవర్గంలో దాదాపు 6,800 డ్వాక్రా సంఘాల్లో సుమారు 70 వేల మంది వరకు సభ్యులున్నారు. పలు పథకాల ద్వారా వీరంతా స్వయం ఉపాధితో రాణిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన లఖ్‌పతి దీదీ యోజన, ప్రధానమంత్రి ఉపాధి కల్పన మరింత ఆర్థిక భరోసా ఇచ్చాయి. రూ.50 లక్షల వరకు రుణాలు 35 శాతం రాయితీలతో అందనున్నాయి. వీటితో మరింత ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేసి లక్ష్యాలను నెరవేర్చుకోవాలి.

విద్యా నైపుణ్యాభివృద్ధిరస్తు..

విలీనం పేరుతో నిర్వీర్యమైన పాఠశాల విద్యను గుణాత్మకంగా అందించేందుకు కార్యాచరణ జరుగుతోంది. నియోజకవర్గంలో 296 పాఠశాలల్లో 16,037 మంది విద్యార్థులున్నారు. ఎస్ఎంసీ ఎన్నికలతో పాఠశాలలకు చక్కని పర్యవేక్షణ చేకూరింది. కళాశాల స్థాయిలో నైపుణ్య శిక్షణ దిశగా కార్యాచరణ జరుగుతోంది. నైపుణ్య గణనపై చేపట్టిన సర్వే ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధి దిశగా చక్కని అవకాశాలు రానున్నాయి.

ఉపాధికి హామీతో..

గ్రామాల్లో వ్యవసాయ కూలీలకు పూర్తి స్థాయిలో ఉపాధి కల్పించేందుకు గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నియోజకవర్గంలో 2024-25 సంవత్సరానికి 5,975 పనులు గుర్తించారు. ఉద్యాన పంటలను కూడా పథకంతో అనుసంధానం చేసేందుకు కృషి జరుగుతోంది. ఫలితంగా ఉద్యాన రైతులకు ప్రయోజనం చేకూరనుంది. కూలీలకు వంద రోజుల ఉపాధి లభించనుంది.

ఆ శక్తులే మనకు నేస్తాలు..

విజయ సాధనకు సంకల్ప శక్తి ప్రతి ఒక్కరిలో ఉండాలి. దానిని సమర్థంగా నెరవేర్చుకునేందుకు ప్రణాళికాయుత కార్యశక్తి నింపుకోవాలి. పరిపూర్ణ విజ్ఞానశక్తిని మన సొంతం చేసుకుని ముందుకు సాగితే అన్నింటా మనదే విజయం.



ర్యాలిలో గాజుల అలంకరణలో.. తొత్తరమూడిలో.. అంబాజీపేటలో.. జి.పెదపూడిలో.. పెదపట్నంలంకలో.. తాటిపాకలో.. అంతర్వేది పల్లిపాలెంలో..

వందే జనని.. శక్తిస్వరూపిణి

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం దుర్గమ్మవారి ఆలయాల్లో అభిషేకాలు, వేదపారాయణలు, మహిళలు కుంకుమార్చనలు చేశారు. అంబాజీపేట వీరభద్రాటాకీసు ఎదురుగా ఉన్న విజయకనకదుర్గమ్మ వారిని 9,999 నిమ్మకాయలతో అలంకరించారు. అయినవిల్లి సిద్ధివినాయక స్వామి ఆలయంలో స్వామివారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. పలువురు నూతన వాహనాలకు పూజలు చేశారు. అమ్మవారు మహిషాసుర మర్దిని, తదితర అలంకరణల్లో భక్తులకు దర్శనమిచ్చారు. కొత్తపేట మండలం అవిడి, చప్పిడివారిపాలెంలో దుర్గమ్మవారిని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కమలారాణి దంపతులు దర్శించుకున్నారు.

- న్యూస్‌టుడే, మామిడికుదురు, అంతర్వేది, ఆలమూరు, పి.గన్నవరం, అంబాజీపేట, ఆత్రేయపురం, రాజోలు, మలికిపురం, రావులపాలెం పట్టణం, అయినవిల్లి, కొత్తపేట, రావులపాలెం గ్రామీణం



అవిడి దుర్గమ్మ ఆలయంలో ఎమ్మెల్యే బండారు దంపతులు



కొర్లపాటివారిపాలెం, చింతలూరు, పెదపట్నంలో మహిళల కుంకుమ పూజలు

ఆక్వా చెరువులకు విద్యుత్తు కనెక్షన్లు తొలగించాలి: ఎమ్మెల్యే

మలికిపురం, న్యూస్‌టుడే: తాగునీటి పథకాల కోసం ఏర్పాటు చేసిన విద్యుత్తు ఉపకేంద్రాల నుంచి ఆక్వా చెరువులకు అక్రమంగా ఇచ్చిన కనెక్షన్లు తొలగించాలని, గృహ వినియోగ విద్యుత్తు సరఫరాను మెరుగుపరచాలని విద్యుత్తు శాఖ ఎస్ఈకి ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ విజ్ఞప్తి చేశారు. విశ్వేశ్వరాయపురంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గుడిమెళ్లంక భారీ తాగునీటి పథకం కోసం ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో లక్కవరంలో ఏర్పాటు చేసిన సబ్ స్టేషన్ నుంచి 11 కేవీ ఫీడరు ద్వారా పశ్చిమ గోదావరి జిల్లాలోని గ్రామాల్లో ఆక్వా చెరువులకు 24 గంటల విద్యుత్తు సౌకర్యం కల్పించడం దారుణమన్నారు. విద్యుత్తు కోతల కారణంగా గుడిమెళ్లంక పథకం నుంచి తాగునీటి సరఫరాకు విఘాతం ఏర్పడుతోందన్నారు. ఇదే సబ్‌స్టేషను నుంచి ఎస్సీ సొసైటీ భూములకు సాగు నీరందించే లక్ష్యంతో శంకరగుప్తంలోని ఎత్తిపోతల పథకానికి ప్రత్యేకంగా వేసిన 11 కేవీ విద్యుత్తు ఫీడరు నుంచి 70 ఆక్వా చెరువులకు కనెక్షన్లు ఇచ్చారన్నారు. పొన్నమండ-మగటపల్లి సబ్‌స్టేషను నుంచి గోగన్నమఠం డ్రెయిను ఆక్రమిత ఆక్వా చెరువులకు కూడా విద్యుత్తు సరఫరా చేస్తున్నారన్నారు. ఆక్వా చెరువులకు ఇచ్చిన అక్రమ కనెక్షన్లు తొలగిస్తే గృహ వినియోగదారులకు మెరుగైన విద్యుత్తు సరఫరా చేయవచ్చని ఎస్ఈ దృష్టికి తెచ్చామన్నారు. గొల్లపాలెం విద్యుత్తు సబ్‌స్టేషను పరిధిలో అదనపు 11 కేవీ విద్యుత్తు ఫీడరు ఏర్పాటు చేస్తే నాలుగు గ్రామాలకు మెరుగైన విద్యుత్తును సరఫరా చేయవచ్చని తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన డీపీవో

జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలు చేపట్టిన డి.శాంతలక్ష్మి శుక్రవారం ఎమ్మెల్యే దేవ వరప్రసాద్‌ను విశ్వేశ్వరాయపురంలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని సమస్యలను డీపీవో దృష్టికి తెచ్చి పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు.

అధిక ధరలకు వంటనూనెలు విక్రయిస్తే చర్యలు

అంబాజీపేట, న్యూస్‌టుడే: మండలంలోని అన్ని కిరాణా దుకాణాల్లో ధరల పట్టికలు ఏర్పాటు చేసినట్లు తహసీల్దారు జె.వెంకటేశ్వరి చెప్పారు. నిబంధనలు అతిక్రమించి ఎక్కువ ధరలకు వంటనూనెలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ధరల పట్టిక ఏర్పాటు చేయిస్తున్న అధికారులు

అధ్యాపకుల సమస్యలు పరిష్కరించండి

మలికిపురం, న్యూస్‌టుడే: నెల రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న అధ్యాపకులకు జీతాలు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు డిమాండు చేశారు. కళాశాల ఎదుట రిలే నిరాహార దీక్షలు చేస్తున్న శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించి మద్దతు పలికారు. కరస్పాండెంట్ నిరంకుశంగా వ్యవహరించడం సముచితం కాదన్నారు. పాలకవర్గంపై సంబంధిత శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక నాయకులు గెడ్డం తులసీభాస్కరరావు, గెడ్డం పేర్రాజు, ఫిలిప్‌రాజు, అశోక్, దేశినీడి భాస్కరరావు, రంపాలరాజు తదితరులు అధ్యాపకులకు మద్దతు తెలిపారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రచారం

కొత్తపేట, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలను శాసన మండలిలో వినిపించడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి బొర్రా గోపీమూర్తి అన్నారు. ఉభయ గోదావరి జిల్లాల పర్యటనలో భాగంగా శుక్రవారం కొత్తపేటలో ఉపాధ్యాయులను కలుసుకుని ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు. యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

నాటు సారాతో ఇద్దరి అరెస్టు

కొత్తపేట, న్యూస్‌టుడే: వాడపాలెం లాకులు దాటిన తరువాత ఏటిగట్టు సమీపాన పెదపేట శివారు లంకలో నాటుసారా కాస్తున్న అదే గ్రామానికి చెందిన వురం సురేంద్ర, వురం రాంబాబులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై జి.సురేంద్ర తెలిపారు. సిబ్బందితో కలసి దాడి చేసి 30 లీటర్ల నాటుసారా, సామగ్రి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు. శుక్రవారం వారిని కొత్తపేట కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారని తెలిపారు. ఎవరైనా నాటుసారా కాసినా, విక్రయించినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

పాడి గేదె అపహరణ

అంబాజీపేట: చిరతపూడిలో పితాని సూర్యనారాయణకు చెందిన కొబ్బరితోటలో ఉన్న పాడి గేదెను గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. రూ.75 వేల విలువ చేసే గేదె అపహరణకు గురికావడంతో అంబాజీపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బాలికకు ఆర్థిక సాయం

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: గొంది గ్రామంలో విద్యుత్తు ప్రమాదంలో గాయపడి ఒక చేయి కోల్పోయి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న బర్రే దుర్గాభవానికి లైన్ చిల్డ్రన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మూన్‌మోహన్‌రెడ్డి సమకూర్చిన రూ.21 వేల నగదును ఎస్సై దుర్గా శ్రీనివాస్ శుక్రవారం అందజేశారు. స్థానిక కొల్లు కుటుంబ సభ్యులు రూ.14 వేలు సాయం చేశారు. సర్పంచి రవికుమార్, తెదేపా గ్రామ శాఖ అధ్యక్షుడు కొల్లు సామోరు, మత్స్యకార సంఘం అధ్యక్షుడు కొల్లు రాము, తాడి సత్యనారాయణ, పోతురాజు కృష్ణ, దాసరివాసు తదితరులు పాల్గొన్నారు.



దానియేలు దంపతులకు సన్మానం

ఘనంగా మినిస్ట్రీస్ వార్షికోత్సవం

పి.గన్నవరం, న్యూస్‌టుడే: పెదకందాలపాలెంలో నూతన యెరూషలేం ప్రార్థన మందిరంలో న్యూ జెరూసలేం మినిస్ట్రీస్ సంఘం వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దైవజనులు భాస్కర్ (నంద్యాల), కె.జాన్‌ఫిలిప్ (ప్రకాశం), లాజరస్ జోషఫ్ (జబల్‌పూర్) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మినిస్ట్రీస్ అందించిన సేవలను సంస్థ అధినేత డాక్టర్ జి.దానియేలు వివరించారు. అనంతరం దానియేలు దంపతులను ఘనంగా సత్కరించారు. సంఘ కార్యదర్శి యు.జాన్‌బాబు, ఫిలిప్ గిరీశ్, కరుణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

స్పందనకు వందనం

చెత్త తొలగింపు

రావులపాలెంలోని శెట్టిబలిజ నగర్‌లో రోడ్డు చెంతన చెత్త, వ్యర్థాలు పేరుకుపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు తెలిపిన సమస్యను పంచాయతీ కార్యదర్శి ఎల్.దుర్గాప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించారు. సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు. - న్యూస్‌టుడే, రావులపాలెం పట్టణం

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174 పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట: 90323 93884

ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు: మంత్రి సుభాష్


మంత్రి వాసంశెట్టి సుభాష్

రామచంద్రపురం: విజయదశమి సందర్భంగా తెలుగు ప్రజలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి విజయం సాధిస్తుందన్నది ఈ పండుగ సందేశమంటూ మంత్రి సుభాష్ పేర్కొన్నారు. దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

మండపేట: దశమిని పురస్కరించుకొని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు మండపేట నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ ప్రత్తిపాడ నూకదుర్గారాణి అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

సత్యవాడలో సువాసినీ పూజలు

పామర్రు, న్యూస్‌టుడే: కె.గంగవరం మండలం సత్యవాడ శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు, దేవీ నవరాత్రుల వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శుక్రవారం సువాసినీ, బాలాపూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గ్రామంలోని పలువురు మహిళలు, బాలలకు దేవీ అవతారాల్లో అలంకరించి పూజలు చేశారు. ఆధ్యాత్మిక వేత్త పోలిశెట్టి వెంకట్రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


పూజల్లో పాల్గొన్న మహిళలు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ. 10 గం. నుంచి మ. ఒంటి గంట వరకు
మండపేట: 80085 74183, రామచంద్రపురం: 80085 74191

మురుగుతో దుర్వాసన

సమస్య: ద్వారపూడి పంచాయతీ పరిధి సంగీత వెంకటరెడ్డి నగర్ రెండో వీధి కాలువలో మురుగు పారడంలేదు. దుర్వాసనతో పాటు దోమల బెడద ఎక్కువగా ఉంది.
- నాగమల్లేష్, ద్వారపూడి

సమాధానం: మురుగు పారుదల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.
- ఆకుల వీవీ.రమణ, పంచాయతీ కార్యదర్శి, ద్వారపూడి

సమస్య: కేశవరం పంచాయతీ పరిధి గనిపోతురాజు రోడ్డు చెరువు దగ్గర రహదారి పక్కన చెత్త పోస్తున్నారు. దుర్వాసన వస్తోంది.
- ఉండమట్ల రాజేష్, కేశవరం

సమాధానం: పరిశీలించి చెత్తను తొలగిస్తాం.
- ఎస్‌వి.సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి, కేశవరం

వీధిదీపాలు వెలగడంలేదు

సమస్య: వెలగతోడులో వీధిదీపాలు వెలగడం లేదు. అధికారులు చర్యలు తీసుకోవాలి.
- కృష్ణమూర్తి, వెలగతోడు

సమాధానం: పరిశీలించి చర్యలు చేపడతాం.
- వర్మ, పంచాయతీ కార్యదర్శి, వెలగతోడు.

వాహనాలతో ఇబ్బందులు

సమస్య: మండపేట - ద్వారపూడి రహదారిలో టిప్పర్ లారీలు చాలా వేగంగా నడుపుతున్నారు. దీంతో ప్రజలు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు.
- కుమారస్వామి, తాపేశ్వరం

సమాధానం: లారీల వేగాన్ని పరిశీలిస్తున్నాం. డ్రైవర్లకు అవగాహన కల్పిస్తాం. ఓవర్‌టేక్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.
- సురేష్, మండపేట రూరల్ ఎస్సై, ఇప్పనపాడు

– న్యూస్‌టుడే, ద్వారపూడి, మండపేట గ్రామీణం

పట్టణం.. అంధకారం


దీపాలు వెలగని తోటవారి వీధి

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం పట్టణాన్ని గత వైకాపా అయిదేళ్ల పాలనలో పాపాలు నేడు శాపాలుగా వెంటాడుతున్నాయి. పట్టణంలో పలు వార్డుల్లో వీధి దీపాల మరమ్మతుల సామగ్రి లేక అంధకారంలోనే ఉంటున్నాయి. కేవలం 60శాతం మాత్రమే వీధి దీపాలు వెలుగుతున్నాయని పట్టణ ప్రజలు వాపోతున్నారు. వీధి దీపాల నిర్వహణ, సామగ్రి సరఫరాకు 2024 మార్చి 31 వరకు ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీస్ లిమిటెడ్ (ఈఈఎస్ఎల్) ఒప్పందంతో పనులు జరిగాయి. ఒప్పంద గడువు ముగిసేనాటికి ఆయా పట్టణాల్లో వీధి దీపాలన్నింటిలో 98శాతం వెలిగించి.. పాడైన బాక్సులను పనిచేసేలా చూసి అవసరమైన సామగ్రిని ఇచ్చిన తర్వాతే ఈఈఎస్ఎల్ కంపెనీ సంబంధిత సొమ్మును పురపాలక సంఘాల నుంచి స్వీకరించాలి. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఇవేమీ జరగకపోవడంతో ఇప్పటికీ పట్టణంలో వీధి దీపాల సమస్యలు తీరడంలేదని స్థానికులు అంటున్నారు. ఈఈఎస్ఎల్‌తో ఒప్పందం వీడిన కారణంగా గతంలో పట్టణాలకు ఇవ్వాల్సిన సామగ్రి రాకపోవడంతో చీకటి సమస్యలు తలెత్తాయి. ఇప్పుడు మళ్లీ పట్టణంలో టెండర్లు పిలిచి మరో గుత్తేదారునికి సామగ్రి సరఫరాకు అనుమతి ఇస్తే సంబంధిత వ్యక్తి సకాలంలో అందివ్వడంలేదు. దీంతో సమస్య మళ్లీ మొదటికొచ్చింది.

ఉన్నవాటితో సర్దుబాటు..

రోజురోజుకు పట్టణంలోని 28 వార్డుల్లో వీధిదీపాలు సక్రమంగా వెలగక పోవడంతో సమస్య పెరిగిపోతోంది. పట్టణంలో 3,689 దీపాలకు ప్రస్తుతం 60శాతం అంటే 2,200 దీపాలు కూడా వెలగడం లేదు. సామగ్రి సకాలంలో రాని కారణంగా ఈ సమస్యలు తలెత్తుతున్నాయని.. ఉన్న వాటినే సర్దుబాటు చేస్తున్నామని సిబ్బంది చెబుతున్నారు. దీంతో వెంటనే మరమ్మతులు చేయలేకపోతున్నామని సిబ్బంది అంటున్నారు. ఉన్న సిబ్బంది మరమ్మతులు చేయాలన్నా సరైన పరికరాలు లేక ఏమీ చేయలేని పరిస్థితిలో నలుగుతున్నారు. ఫలితంగా తోటవారి వీధి, రైల్వేస్టేషన్ రోడ్డు, చప్పిడివారి సావరం, రత్నంపేట, సూర్యానగర్, కె.ఎస్.ఆర్ నగర్, గుబ్బలవారిపేట, చింతపల్లి సూరన్న నగర్ తదితర ప్రాంతాల్లో వీధి దీపాలు సక్రమంగా వెలగక ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పట్టణంలో అంధకార సమస్యలను పరిష్కరించాలని స్థానికులంతా వేడుకుంటున్నారు.

రెండు రోజుల్లో పరిష్కరిస్తాం..

సామగ్రి సకాలంలో రావడంలేదన్న విషయం వాస్తవమే. వీధి దీపాల మరమ్మతులకు చర్యలు చేపట్టాం. సోమవారం నాటికి అవసరమైన పరికరాలు వస్తాయని భావిస్తున్నాం. వెలగని విద్యుత్తు దీపాలను పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం.
- శ్రీకాంత్, మున్సిపల్ డీఈ, రామచంద్రపురం

నేత్ర సంరక్షణపై అవగాహన ర్యాలీ


ర్యాలీలో వైద్యారోగ్య సిబ్బంది

అంగర, న్యూస్‌టుడే: ప్రజలందరూ నేత్ర సంరక్షణకు తగిన జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారిణి డా.రత్న కుమారి అన్నారు. శుక్రవారం ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని పురస్కరించుకుని కపిలేశ్వరపురం మండలం అంగర పీహెచ్‌సీ వద్ద అవగాహన ర్యాలీ నిర్వహించారు. బలుసు రుద్రయ్య మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటుచేశారు. కంటివైద్య నిపుణుడు డా.ఎస్.సత్యనారాయణ 48 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో త్వరలో శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని వైద్యాధికారులు తెలిపారు. ఎంపీహెచ్ఈవో మల్లిఖార్జునుడు, హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణ కరవు


సాక్షివారి వీధిలో పేరుకుపోయిన చెత్త

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్రాక్షారామలో పారిశుద్ధ్య నిర్వహణ రోజురోజుకు అధ్వానంగా తయారవుతోంది. ద్రాక్షారామలో ప్రధాన భాగమైన మార్కెట్టు నుంచి కర్రి వారి వీధి, సాక్షివారి వీధుల్లో చెత్త తరలించే వాహనం మరమ్మతులకు గురైంది. దీని కారణంగా ఇళ్ల వద్ద చెత్తను సేకరించడం ఆపేశారు. దీంతో మండలంలో చెత్త సమస్య వీధివీధినా తిష్ఠ వేస్తోంది. వారం రోజులుగా వీధుల్లో చెత్త అక్కడే ఉండడంతో గ్రామస్థులు చెత్త తొలగింపుపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై గతంలో పలుమార్లు అనేక కథనాలు వెలువడినా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఇళ్లవద్ద చెత్తబుట్టలు నిండిపోయి ఈగలు ముసురుతున్నాయని, రోజూ చెత్తను సేకరించేలా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. సమస్యపై పంచాయతీ విస్తరణ అధికారి సెలత్‌రాజును వివరణ కోరగా వెంటనే చర్యలు తీసుకుంటామని, రోజూ చెత్తసేకరించే వాహనాన్ని పంపే ఏర్పాటు చేస్తామని తెలిపారు.

– న్యూస్‌టుడే, ద్రాక్షారామ


ద్రాక్షారామ మాణిక్యాంబ


రామచంద్రపురం జ్ఞాన సరస్వతి


అంగరలో..


మండపేట నాయుళ్ల రామాలయం వద్ద..


అర్తమూరులో..

జయ జయహే.. మహిషాసురమర్దిని

ద్రాక్షారామ: శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా శుక్రవారం ద్రాక్షారామ శ్రీ మాణిక్యాంబ అమ్మవారిని మహిషాసురమర్దినిగా అలంకరించారు. ఉదయం మేలుకొలుపు, సుప్రభాతసేవ, అర్చనలు జరిగాయి. శ్రీచక్రనవావరణార్చన, కుంకుమ పూజలు, సువర్ణ, రజిత, విశేష పుష్పాలతో వేద పండితులు, అర్చకులు అర్చన చేశారు. ఆదివారపుపేట శ్రీ శివబాలయోగి ఆలయంలో అమ్మవారు మహిషాసురమర్దినిగా దర్శనమిచ్చారు.

> మహర్నవమిని పురస్కరించుకుని జగన్మాతను తొమ్మిదో రోజు మహిషాసుర మర్దినిగా అలంకరించారు. లోకనాయకి సింహ వాహనంపై ఉగ్రరూపంతో మహిషరుడిని అంతమొందిస్తూ దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మహిళలు విశేష కుంకుమార్చనలు చేశారు. అమ్మను చూడటానికి భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చారు.

రామచంద్రపురం: అసుర సంహారిణి మహిషాసురమర్దినిగా రామచంద్రపురం ప్రధాన రోడ్డు జ్ఞాన సరస్వతి అమ్మవారిని అలంకరించారు.

మండపేట: దసరా మహోత్సవాలు మండలంలో అట్టహాసంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం అమ్మవారు మహిషాసురమర్దినిగా భక్తులను అనుగ్రహించారు.

మండపేట గ్రామీణం: అర్తమూరు, తాపేశ్వరం, పాలతోడు, వెలగతోడు, ఏడిద, ఏడిద సావారం, ఏడిద సీతానగరం గ్రామాల్లోని కనకదుర్గమ్మ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు జరిగాయి.

ద్వారపూడి: ద్వారపూడి బ్యాంకు వీధిలో ప్రసిద్ధ శ్రీరాజ్యలక్ష్మీ అమ్మవారు, ఆర్యవైశ్య కల్యాణ మండపంలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవి మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు కుంకుమ పూజలు చేశారు.

రాయవరం: వెదురుపాక విజయదుర్గాదేవి పీఠంలోని అమ్మవారు మహిషాసురమర్దినిగా భక్తులకు అభయమిచ్చారు. లలితా, విష్ణు, సామూహిక పారాయణలు, సువాసినులతో పూజలు, అమ్మవారికి నీరాజన మంత్రపుష్పాలు నిర్వహించారు. పీఠాధిపతి వాడ్రేవు వెంకట సుబ్రహ్మణ్యం ఆధ్యాత్మిక ప్రసంగం భక్తులను ఆకట్టుకుంది. సోమేశ్వరాలయంలోనూ విశేష పూజలు జరిగాయి.

అంగర: కపిలేశ్వరపురం మండలంలోని అంగర వేణుగోపాల స్వామి ఆలయంలోని అమ్మవారిని రాజరాజేశ్వరీ దేవిగా అలంకరించారు.


సోమేశ్వరాలయంలో..


మహిషాసురమర్దినిగా వాసవి

ఇదేనా స్వచ్ఛ సంకల్పం


తాపేశ్వరంలో మూలకు చేరిన రిక్ష

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో చెత్తాచెదారాలను తరలించడానికి పారిశుద్ధ్య కార్మికులు ఉపయోగించే రిక్షాలు మూలకు చేరాయి. మరమ్మతులకు గురైన వాటిని పంచాయతీ విస్మరించడంతో అవి ఈ స్థితికి చేరాయి. గత వైకాపా ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షన్ పథకంలో భాగంగా మండలానికి 88 రిక్షాలు తెచ్చింది. వీటిలో సుమారు 45 పనిచేస్తున్నాయి. మిగిలినవి మరమ్మతులకు లోనవ్వడం, తడిచెత్త వేసే సమయంలో కిందభాగం పాడైపోవడంతో మూలన పడ్డాయి. కొన్ని గ్రామాల్లోని రిక్షాలు సంపద కేంద్రాల వద్దే నిరుపయోగంగా తిష్ఠ వేశాయి. కొన్ని పంచాయతీ షెడ్డులో పనికిరాకుండా మూలుగుతున్నాయి. చిన్న చిన్న మరమ్మతులు చేసి వీటిని వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. అయినప్పటికీ ఆచరణలోకి రావడంలేదు. ప్రస్తుతం అన్ని పంచాయతీల్లో ట్రాక్టర్లు ఉన్నాయి. కాబట్టి పారిశుద్ధ్య కార్మికులు ఈ రిక్షాలను వినియోగించడంలేదు. వీటిని ఉపయోగపడే విధంగా మలుచుకోవచ్చని పలువురు పేర్కొంటున్నారు. దీనిపై పంచాయతీ అధికారులు శ్రద్ధ తీసుకోవాల్సి ఉంది. సమస్యను ఈఓపీఆర్డీ దాసరి శ్రీను వద్ద ప్రస్తావించగా వినియోగంలో లేని రిక్షాలకు మరమ్మతులు చేసేందుకు ప్రతిపాదనలు చేస్తున్నామన్నారు.

అమ్మవారి సేవలో ఎమ్మెల్సీ తోట

రామచంద్రపురం: రామచంద్రపురం పట్టణ ముచ్చుమిల్లి గ్రామంలో దసరా మహోత్సవాలలో భాగంగా అమ్మవారిని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు శుక్రవారం దర్శించుకున్నారు. అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ, ముచ్చుమిల్లి పెద్దలు పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ

రామచంద్రపురం: రామచంద్రపురం పట్టణానికి చెందిన బళ్ల సూర్యనారాయణ మూర్తి పట్టణ బంగ్లాతోట, సువార్తపేట తదితర ప్రాంతాల్లో పేదలకు చీరలు, దుస్తులు పంపిణీ చేశారు. నిరుపేదలకు తనవంతు సాయం చేయాలన్న ఉద్దేశంతో ఈ వితరణ చేసినట్లు ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

యాజమాన్యం నిర్ణయంపై ఏజెంట్ల నిరసన

మండపేట, న్యూస్‌టుడే: ఎల్ఐసీ యాజమాన్యం తీసుకున్న నిర్ణయాలతో తమ పాలసీ దారుల ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని వాటిని కాపాడాలని ఎల్ఐసీ ఏజెంట్లు డిమాండ్ చేశారు. పాలసీ దారులకు బోనస్ పెంచాలని, పెంచిన ప్రీమియం తగ్గించాలంటూ డిమాండ్ చేశారు. పాలసీ దారుల ప్రయోజనం కోరుతూ దేశవ్యాప్తంగా ఏజెంట్స్ ఫెడరేషన్ పిలుపు మేరకు చేపట్టిన నిరసన అయిదో రోజుకు చేరింది. మండపేటలోని ఎల్ఐసీ శాటిలైట్ బ్రాంచ్ కార్యాలయం వద్ద చేపట్టిన కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు గరిమెళ్ల గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శిర్డీ సాయిబాబా ఆలయాల్లో నేడు పూజలు

మండపేట: శిర్డీ సాయిబాబా మహా సమాధి చెందిన రోజు పురస్కరించుకుని విజయదశమి సందర్భంగా శనివారం పట్టణంలోని బాబా మందిరాల్లో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. స్థానిక అగ్రహారం వీధిలోని సాయిబాబా మందిరంలో పూజా కార్యక్రమాలు, అన్నసమారాధన, తర్వాణి పేట సాయిబాబా మందిరం వద్ద లక్ష్మికుబేర హోమం, కాకడహారతి, పల్లకీ ఊరేగింపు, అన్నాభిషేకం, సాయంత్రం తేజ్‌హారతి వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

దోమల లార్వాతో ప్రమాదం

రాయవరం, న్యూస్‌టుడే: రాయవరం మండలం చెల్లూరులో మాచవరం పీహెచ్‌సీ వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం యాంటీ లార్వా ఆపరేషన్ నిర్వహించారు. ఎంపీహెచ్‌వో ఎ.గోపాలకృష్ణ మాట్లాడుతూ నివాసిత ప్రాంతాల్లో నిల్వ నీటిలో దోమ లార్వా పెరిగే ప్రమాదముందన్నారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఇంటింటా సర్వే నిర్వహిస్తామన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది కె.అనంతలక్ష్మి, నగేష్, పి.ప్రసాద్, పి.నాగమల్లేశ్వరి, రమ్య, భారతీ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

వార్డు సభ్యుడి మృతికి సంతాపం

అంగర: అంగర పంచాయతీ ఒకటో వార్డు మెంబరు శివుడు గంగాధరం గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగుళ్ల లీలాకృష్ణ, స్థానిక జనసేన నాయకులు, పంచాయతీ పాలక వర్గ సభ్యులు శుక్రవారం సంతాపం తెలిపారు. గంగాధరం కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

చికిత్సపొందుతూ యువకుడి మృతి

మసీదుసెంటర్(కాకినాడ): డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాయవరానికి చెందిన ఎన్.సందీప్(19) కాకినాడ జీజీహెచ్‌లో చికిత్సపొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందారు. గడ్డిమందు తాగడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ప్రథమ చికిత్స అనంతరం ఈనెల 8న జీజీహెచ్‌లో చేర్చారు. దీనిపై రాయవరం పోలీసులు కేసు నమోదు చేశారు.

అమలాపురం
• అమలాపురం • ముమ్మిడివరం

జాతీయ పోటీలకు యానాం విద్యార్థిని ఎంపిక



యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరిలో ఈనెల 11 నుంచి 13 వరకు నిర్వహించే జాతీయస్థాయి ఆట్యా పాట్యా పోటీలకు యానాం రీజియన్ నుంచి శారదా విద్యా నికేతన్ విద్యార్థిని చింతా శ్రీదుర్గాలక్ష్మి షణ్ముఖప్రియ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిక్కాల వెంకటేశ్వరరావు తెలిపారు. అండర్-14 బాలురు, బాలికల విభాగంలో 24 రాష్ట్రాల నుంచి విద్యార్థులు పోటీల్లో పాల్గొంటారని వివరించారు. పుదుచ్చేరి రాష్ట్రం తరుపున ఎంపికైన షణ్ముఖప్రియను దిల్లీలోని ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, శారదా ఎడ్యుకేషనల్ ప్రెసిడెంట్ కంచర్ల చిన్నబ్బాయి ఉపాధ్యాయులు అభినందించారు.

అమ్మవారికి సారె సమర్పణ



కాట్రేనికోన, న్యూస్‌టుడే: దసరా ఉత్సవాల్లో భాగంగా కందికుప్పలో కొలువైన కనకదుర్గమ్మకు స్థానిక ఆడపడుచులు, కోడళ్లు శుక్రవారం 108 రకాల మిఠాయిలతో సారె, చీర సమర్పించారు. దసరాను పురస్కరించుకుని ఏటా అమ్మవారికి సారె సమర్పిస్తారు. ముందుగా పల్లంకుర్రులోని వెంకటేశ్వరస్వామివారి ఆలయానికి వెళ్లి పూజలుచేసి ఆయన ఆడపడుచు అయిన అమ్మవారికి స్వామివారే సమర్పించినట్లుగా ఊరేగింపుగా తీసుకువచ్చారు.

బాలపూజ మహోత్సవం

అమలాపురం పట్టణం: పట్టణంలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరిదేవి మండపంలో ఆర్యవైశ్య బాలికల దినోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 102 మంది బాలికలకు బాలపూజ మహోత్సవాన్ని జరిపించారు. సంప్రదాయ దుస్తులతో వచ్చిన బాలికలను అమ్మవారి స్వరూపంగా భావించి ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం పసుపు, కుంకుమ, జాకెట్టు, ప్రసాదం అందించారు.



కన్యకాపరమేశ్వరిదేవి మండపంలో మహిళల పూజలు

మేమున్నాం.. మీకు తోడుగా



రోడ్లపై నీరు తొలగించేలా చర్యలు

సమస్య: కాట్రేనికోనలో కురిసిన వర్షాలకు కొన్నిచోట్ల రోడ్లపై నీరు నిలుస్తోంది. సంబంధిత అధికారులు స్పందించి నీరు తొలగించే చర్యలు చేపట్టాలి. – శ్రీను, స్థానికుడు

పరిష్కారం: సమస్య సర్పంచి సుధాకర్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించారు. పారిశుద్ధ్య సిబ్బందితో పనులు చేపట్టి నీరు దిగేలా చేశారు.

వీధి దీపాలకు మరమ్మతులు


సమస్య: కుండలేశ్వరం పంచాయతీ పరిధిలో కొన్ని వీధిదీపాలు వెలగడం లేదు. పంచాయతీ అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలి. – గ్రామస్థులు

పరిష్కారం: సమస్యను సర్పంచి జీవీవీసుబ్బలక్ష్మికి తెలపగా ఆమె స్పందించారు. గ్రామంలో వెలగని దీపాలను సరిచేయించారు.

- న్యూస్‌టుడే, కాట్రేనికోన

సమయం: ఉ॥ 10 గం॥ నుంచి మ॥ ఒంటి గంట మధ్య
మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
అమలాపురం: 79811 19595, ముమ్మిడివరం: 80085 74166


జయజయహే.. జననీ



అమలాపురం శ్రీదేవి అమ్మవారు



శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో..



శ్రీకామాక్షి ఏకాంబరేశ్వరదేవి



బండారులంకలో చాముండేశ్వరి



కాట్రేనికోనలో..



కుండలేశ్వరంలో..



వానపల్లిపాలెం విజయదుర్గమ్మ



సావిత్రినగర్‌లో కనకదుర్గ

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: విజయదశమి పండగ సందర్భంగా దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు పట్టణంలోని పలు ఆలయాల్లో వైభవంగా సాగుతున్నాయి. ఆయా ఆలయాల్లో జనని శ్రీమహిషాసురమర్దిని రూపంలో శుక్రవారం దర్శనమిచ్చారు. అమలాపురంలోని శ్రీదేవి, శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి, శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని వైష్ణవి అమ్మవారు, కల్వకొలనువీధిలోని వేపచెట్టు కనకదుర్గ, భవానినగర్‌లోని శ్రీకళ్యాణదుర్గ, గోల్డ్‌మార్కెట్‌లో శ్రీకామాక్షి ఏకాంబరేశ్వరి, కాలేజీరోడ్డులోని శ్రీబాలత్రిపురసుందరిదేవి అమ్మవార్లను సర్వాంగ సుందరంగా అలంకరించగా భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు కుంకుమపూజలు నిర్వహించారు. 120 కేజీల పసుపుకొమ్ములతో అలంకరించిన శ్రీసుబ్బాలమ్మను అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.



అమలాపురం శ్రీదేవి అమ్మవారి ఆలయంలో పూజలు



ఈదరపల్లిలో దుర్గాదేవిని దర్శించుకుంటున్న భక్తులు

శ్రీకనకదుర్గమ్మ ఆలయాల్లో భక్తులు, భవానీలు చండీహోమం, కుంకుమపూజలు నిర్వహించారు.

అమలాపురం గ్రామీణం: బండారులంకలోని చాముండేశ్వరి అమ్మవారిని శుక్రవారం మహిషాసురమర్దినిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈదరపల్లిలోని దుర్గాదేవి అమ్మవారిని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు స్థానిక భక్తులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం అన్నసమారాధన ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు, జంగా అబ్బాయివెంకన్న, నల్లా మల్లిబాబు, వలవల శివరావు, బోణం సత్తిబాబు, చింతపల్లి చిన్నా తదితరులు పాల్గొన్నారు.

కాట్రేనికోన: దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు శుక్రవారం పలు మండపాల్లో అమ్మవారిని సుందరంగా అలంకరించి, నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

ఉప్పలగుప్తం: దసరా నవరాత్రుల్లో భాగంగా వానపల్లిపాలెం విజయదుర్గమ్మ ఆలయంలో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన ఏర్పాటుచేశారు.

యానాం: యానాం సావిత్రినగర్‌లోని కనకదుర్గమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం భక్తులు ప్రత్యేకపూజలు చేశారు. అమ్మవారిని మహిషాసురమర్దినిగా అలంకరించారు.

గ్రామస్థాయిలో బలోపేతం కావాలి

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: భారత రిపబ్లికన్ పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఎం.రుషి అన్నారు. ముమ్మిడివరంలోని అంబేడ్కర్ కమ్యూనిటీ హాలు వద్ద ఆర్‌పీఐ జిల్లా అధ్యక్షుడు గిడ్డి జ్ఞానప్రకాష్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ, బూత్ కమిటీలు వేయాలని సమావేశంలో తీర్మానించారు. దడాల రామకృష్ణ, పెనుమాల సుధీర్, సీహెచ్ శ్రీనివాస్, పంతగడ నరసింహమూర్తి, బుడితి శరత్, బల్ల సత్యనారాయణ, యలమించిలి సురేష్, రేవు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మద్యం దుకాణాలకు భారీగా దరఖాస్తులు



అమలాపురంలో దరఖాస్తులు అందజేస్తున్న వ్యాపారులు

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: నూతన మద్యం విధానంలో మద్యం దుకాణాలు దక్కించుకునేందుకు వ్యాపారుల నుంచి భారీగా దరఖాస్తులు వచ్చాయి. ఆశావహులు తమ అదృష్టం పరీక్షించుకునేందుకు ఉత్సాహంగా టెండర్లు దాఖలు చేశారు. అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు మరో మూడు రోజుల పాటు వేసి ఉండాల్సిందే.. ఇప్పటికే జిల్లావ్యాప్తంగా మద్యం దుకాణాలు దక్కించుకునేందుకు వేల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. శుక్రవారంతో దరఖాస్తుల స్వీకరణకు గడువు ముగిసింది. వీటిన్నంటినీ క్రోడీకరించి ఈనెల 14వ తేదీన అమలాపురం కలెక్టరేట్‌లో లాటరీ ద్వారా దుకాణాలు కేటాయించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

సర్కిల్	దుకాణాలు	దరఖాస్తులు
అమలాపురం	28	1,017
ముమ్మిడివరం	13	438
కొత్తపేట	25	793
రాజోలు	29	813
ఆలమూరు	20	419
రామచంద్రపురం	18	414

రూ.77.87 కోట్ల ఆదాయం..

మద్యం దుకాణం దక్కించుకునేందుకు వ్యాపారులు తిరిగి చెల్లించని డిపాజిట్‌గా రూ.2 లక్షల చొప్పున డీడీ అందించి దరఖాస్తులు సమర్పించారు. డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 133 దుకాణాలకు మొత్తం 3,894 మంది దరఖాస్తు చేశారు. ఈ లెక్కన ప్రభుత్వానికి రూ.77.87 కోట్ల ఆదాయం సమకూరింది.

క్రమసంఖ్య ఆధారంగా..

జిల్లాలోని 22 మండలాలు, 3 పురపాలక సంఘాలు, ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలో 133 మద్యం దుకాణాలు కేటాయించడానికి క్రమసంఖ్య ఆధారంగా అమలాపురం పురపాలిక పరిధిలో ఏర్పాటుచేసే షాపులకు ముందుగా లాటరీ తీయనున్నారు. అమలాపురం మండలం, పట్టణ పరిధిలో 9 షాపులకు గురువారం రాత్రి వరకు 327 దరఖాస్తులు వచ్చాయి. జిల్లాలో చివరగా కె.గంగవరం మండలంలో ఏర్పాటుచేసే దుకాణాలకు లాటరీ తీస్తారు. ఈ మండలంలో 4 దుకాణాలకు గురువారం నాటికి 221 దరఖాస్తులు వచ్చాయి.

అమలాపురంలోనే అధికం..

జిల్లాలోని ఏడు నియోజకవర్గాల పరిధిలో అమలాపురం నియోజకవర్గానికి సంబంధించి అధిక దరఖాస్తులు దాఖలయ్యాయి. దుకాణాల సంఖ్యలో రాజోలు మొదటి స్థానంలో ఉండగా రామచంద్రపురం ద్వితీయ, ముమ్మిడివరం చివరి స్థానంలో ఉన్నాయి.

వర్షంతో ఇక్కట్లు

కాట్రేనికోన, న్యూస్‌టుడే: రెండు రోజులుగా కురిసిన వర్షాలతో పలుచోట్ల రోడ్లు, గుంతల్లోకి నీరుచేరి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. శుక్రవారం ఉదయం పలుచోట్ల ఓ మోస్తరు వర్షం కురిసింది. కాట్రేనికోన పోలీసుస్టేషను రోడ్డు, కొప్పిశెట్టివారివీధి, హైస్కూల్‌రోడ్డు, బ్రహ్మన్నచెరువు రోడ్లపైకి నీరు చేరింది. రెండు రోజులుగా నీరు నిలిచిపోవడంతో స్థానికులు అందులోంచే రాకపోకలు సాగిస్తున్నారు. మొండిపొర, గెద్దనపల్లి, వేట్లపాలెం, పోరపేట సహా పలుచోట్ల రోడ్లపై ఇబ్బంది పడుతూ గడిపారు.



పోలీసుస్టేషనురోడ్డులో నిలిచిన నీరు

ముంపు ముప్పు తొలగేదెన్నడు..?

న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం, కాట్రేనికోన

అధిక వర్షాలు అన్నదాతల ఆశలను చిదిమేశాయి. రెండు నెలలుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు ఉప్పలగుప్తం, కాట్రేనికోన మండలాల్లోని పలు గ్రామాల్లో వరిపొలాలు ముంపు బారిన పడ్డాయి. అప్పులు చేసి వ్యయ ప్రాయాసలకు ఓర్చి వేసిన నాట్లు ముంపునీటిలో కుళ్లిపోయాయి. వర్షాలు తగ్గుముఖం పట్టాయన్న ఆశతో కొన్నిచోట్ల తిరిగి నాట్లు వేసిన రైతన్నకు నిరాశే ఎదురైంది. ఎకరాకు రూ.12వేల వరకు పెట్టుబడి పెట్టి సాగుచేసిన చేలు దక్కకుండా పోయాయి. గత అయిదేళ్ల వైకాపా ప్రభుత్వం డ్రెయిన్లలో పూడికలు తొలగించక పోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోతున్నారు.

ఉప్పలగుప్తం మండలంలో ఇలా..

ఉప్పలగుప్తం మండల వ్యాప్తంగా ఏడు వేల ఎకరాల ఆయకట్టుకు రైతులు నాలుగు వేల ఎకరాల్లో నాట్లు వేశారు. అధిక వర్షాలకు నారు దెబ్బతినడంతో కొంతమంది రైతులు సాగు విరమించుకున్నారు. భీమనపల్లి, నంగవరం, ఉప్పలగుప్తం, గొల్లవిల్లి, మునిపల్లి, ఎన్.కొత్తపల్లి, గోపవరం, సన్నవిల్లి తదితర గ్రామాల్లో అధిక వర్షాలకు ముంపుబారిన పడ్డాయి. వీటికి అనుసంధానంగా ఉన్న గొరగనమూడి, రాచకోడు, పావురాలకోడు, సౌత్, నార్త్ పీకలేరు, తదితర డ్రెయిన్లతో పాటు రెవెన్యూ డ్రెయిన్లు పూడికలతో అధ్వానంగా మారాయి. సుమారు 800 ఎకరాలు ముంపుబారిన పడ్డాయి.



గోపవరంలో తూడితో నిండిన కుందుకోడు



కాట్రేనికోనలో ముంపునకు దెబ్బతిన్న చేలు

కాట్రేనికోనలో..

కాట్రేనికోన మండలంలో ఈ ఖరీఫ్‌లో 5,300 ఎకరాల్లో సాగుచేపట్టారు. కొన్నిచోట్ల ముంపు కారణంగా నష్టభయంతో రైతులు ముందుకు రాలేదు. దొంతికుర్రు, మొక్కలతిప్ప, ఓల్డ్‌అయినాపురం, మొండిపొర తదిత డ్రెయిన్ల నుంచి ముంపు నీరు దిగని పరిస్థితి ఉంది. వీటిని ఆధునికీకరించాల్సిన అవసరం ఉంది. రామాలయంపేట, పల్లంకుర్రు, సత్తెమ్మచెట్టు, గెద్దనపల్లి, సత్తరువు, కాట్రేనికోన తదితరచోట్ల ముంపు సమస్య ఎక్కువగా ఉంది. ఈ ప్రభావంతో చాలాచోట్ల సాగు చేపట్టలేదు. కాట్రేనికోన, చెయ్యేరు, గిడ్డివారిపేట తదితర చోట్ల ముంపుతో నాట్లు పాడయ్యాయి.

ప్రతిపాదనలు పంపించాం..

ఈ విషయాన్ని డ్రెయిన్స్ ఏఈ (ఉప్పగుప్తం) సునీత వద్ద ప్రస్తావించగా.. డ్రెయిన్ల ఆధునికీకరణకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించామని చెప్పారు. కాట్రేనికోన మండల డ్రెయిన్స్ ఏఈ మాధవ్ మాట్లాడుతూ.. మండలంలోని డ్రెయిన్ల ఆధునీకీకరణకు సంబంధించి ప్రస్తుతానికి ఎటువంటి పనులు చేపట్టలేదన్నారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రతిపాదనలు పంపిస్తామని పేర్కొన్నారు.

బాలికలు ముందడుగు వేయాలి

అమలాపురం పట్టణం: బాలికలు ఎక్కడా భయపడకుండా ధైర్యంగా ముందడుగు వేయాలని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధనకు ప్రయత్నించాలని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పథక సంచాలకులు ఎం.ఝాన్సీరాణి పేర్కొన్నారు. అమలాపురంలో శుక్రవారం నిర్వహించిన అంతర్జాతీయ బాలికా దినోత్సవంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా బాలికల విశిష్టతలు తెలిపే, అవగాహన కల్పించే గోడపత్రికలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఈవో ఎన్.దుర్గాదేవి, జనకల్యాణ్ వెల్ఫేర్ సొసైటీ మేనేజర్ జి.శ్రీను, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారులు, పర్యవేక్షకులు పాల్గొన్నారు.

అర్చకులకు స్వయం ప్రతిపత్తిపై హర్షం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఆలయాల్లో అర్చకులకు స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై పట్టణ అర్చకులు శుక్రవారం హర్షం వ్యక్తంచేశారు. దేవాదాయ శాఖ కమిషనర్‌తో సహా ఏ అధికారీ వైదిక కార్యక్రమాల్లో జోక్యం చేసుకోరాదని, ఆధ్యాత్మిక విధుల విషయంలో తలదూర్చరాదని జారీచేసిన ఉత్తర్వులతో ఆలయాలకు పూర్వ వైభవం వస్తుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఉపద్రష్ట నాగాదిత్య, మరువాడ వెంకన్న, తోపెల్ల చంటి, ఆకెళ్ల రాజబాబు, అకొండి పవన్ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ నాయకుల ప్రచారం

అమలాపురం పట్టణం: ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పీడీఎఫ్, యూటీఎఫ్ తరుపున బొర్రా గోపిమూర్తిని గెలిపించాలని ఎమెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు కోరారు. అమలాపురంలోని యూటీఎఫ్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.





రేపు ఆదుర్రు బౌద్ధ దమ్మ దినోత్సవం



సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: బౌద్ధ భారత్ స్థాపనకు, బౌద్ధ దమ్మవ్యాప్తికి బహుజనులంతా కృషిచేయాలని బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యవర్గ సభ్యులు ఎన్ఎస్ఆర్‌భూపతి అన్నారు. ముమ్మిడివరంలోని బుద్ధా పార్కు వద్ద పెనుమాల సుధీర్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 13న ఆదుర్రులో నిర్వహించే 68వ బౌద్ధ దమ్మ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. బీఎస్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు మట్టా వెంకట్రావు, శరత్, ఎస్.పృధ్వీరాజ్, తరపట్ల వెంకటేశ్వరరావు, చీకురుమిల్లి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వేదపండితుడు శంకరశాస్త్రికి సత్కారం



అర్చకునికి ప్రశంసాపత్రం అందిస్తున్న గ్రామస్థులు

కాట్రేనికోన: చింతలమెరకలో నూతనంగా నిర్మించిన విజయలక్ష్మిదుర్గ అమ్మవారి ఆలయ ఆవరణలో గ్రామ పురోహితుడు ఆకొండి శంకర శాస్త్రికి స్థానికులు శుక్రవారం ఘన సన్మానం చేశారు. నూతన వస్త్రాలు అందించి సన్మానపత్రంతో సత్కరించారు. మాజీ సర్పంచి కముజు లక్ష్మీరమణారావు, శ్రీబాల దంపతులు బంగారు ఉంగరాన్ని బహూకరించారు.

దశమి సందడి ప్రారంభం



అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: విజయదశమి పండగ అంటేనే కోనసీమ ప్రాంతంలోని అమలాపురం పట్టణం ప్రసిద్ధి. స్వగ్రామాలకు దూరంగా విద్య, ఉపాధి, వ్యాపారాలతో తీరిక లేకుండా గడిపే జిల్లా వాసులు దసరా పర్వదినానికే ఇళ్లకు చేరుకుంటారు. సొంత ఊర్లలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో పండుగ నిర్వహించుకోడానికి జిల్లా చుట్టుపక్కల ప్రాంతాల నుంచే కాకుండా రాష్ట్రాలు, ఇతర దేశాల్లో ఉంటున్న వారు అధికసంఖ్యలో తరలివస్తున్నారు. అల్లుళ్లకు అతిథి మర్యాదలు చేయడంలో పెద్ద పండుగ తర్వాత అదే స్థాయిలో నిర్వహించే పండగ అవ్వడంతో అత్తారింటికి వచ్చే వారూ ఎక్కువగానే ఉంటారు. ఈ నేపథ్యంలో కార్లు, బస్సుల్లో తరలిరావడంతో పట్టణంలో విపరీతమైన రద్దీ నెలకొంది. పెద్ద నగరాల నుంచి ఖరీదైన, విలాసవంతమైన కార్లు పట్టణంలో చక్కర్లు కొడుతున్నాయి. దుస్తులు, చెప్పులు, పండగ సామగ్రి కొనుగోలుకు జిల్లా నలుమూలల నుంచి తరలివస్తున్న జనంతో పట్టణం కిటకిటలాడుతోంది. ఈ సందర్భంగా యువతీ, యువకులు సంప్రదాయ దుస్తులు ధరించి సందడి చేయనున్నారు.



అమలాపురం గడియారస్తంభం కూడలిలో ట్రాఫిక్

క్రీడా సాధనతో ఆరోగ్యం

యానాం, న్యూస్‌టుడే: క్రీడల సాధనతో ఆరోగ్యం, మానసిక ప్రశాంతత కలుగుతుందని పుదుచ్చేరి క్రీడల శాఖ కార్యదర్శి అమర్నాథ్ ఆర్ తల్‌వాడే అన్నారు. యానాంలోని బాలయోగి స్టేడియంలో దసరా సందర్భంగా శుక్రవారం ఏర్పాటుచేసిన బాల్ బ్యాడ్మింటన్ పోటీలను ఆయన ప్రారంభించారు. యానాం బాల్ బ్యాడ్మింటన్ క్లబ్ నిర్వాహకుడు కాపగంటి సుమన్, కోచ్ బొట్టా శ్రీనివాస్, రాయపురెడ్డి విజయ్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించే పోటీలల్లో విజయవాడ, అన్నవరం, బిక్కవోలు, విశాఖపట్నం, శ్రీకాకుళం, కర్నూలు, యానాం నుంచి 13 జట్లు పాల్గొంటున్నాయి. మొదటి రోజు పోటీల్లో విజయవాడ రెడ్డి ఫ్రెండ్స్, బిక్కవోలు, గోపాలపట్నం, విశాఖపట్నం, యానాం జట్లు సూపర్ లీగ్‌కు అర్హత సాధించినట్లు బాల్ బ్యాడ్మింటన్ క్లబ్ నిర్వాహకుడు కాపగంటి సుమన్ తెలిపారు. దిల్లీలోని పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు క్రీడాకారులను పరిచయం చేసుకుని, వారికి భోజన వసతి కల్పించారు.

ఈజిప్టుకు యానాం క్రీడాకారులు

యానాం: ప్రపంచ ఛాంపియన్‌షిప్-2024 పోటీల్లో భాగంగా ఈజిప్టులో యూనియన్ ఇంటర్నేషనల్ డి పెంటాథ్లాన్ మోడరెన్ (యూఐపీఎం) ఆధ్వర్యంలో ఈనెల 14 వరకు నిర్వహించే బైత్లే, ట్రైత్లే పోటీలకు యానాంకు చెందిన నలుగురు క్రీడాకారులు హాజరవుతున్నారు. అండర్-13 విభాగంలో వి.వెంకటనాగసాయి, అండర్-15లో ఎంఎస్ఎస్ జాస్విన్‌నాయుడు, అండర్-17లో వి.మణికంఠ నవీన్, టెంకా ప్రేమ్‌కుమార్ రన్నింగ్, షూటింగ్, స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొంటారు. వీరితో పాటు కోచ్ రవితేజగాంధీ, శాయ్ సెంటర్ ఇన్‌ఛార్జి ఎన్.ఉదయ్‌కుమార్ కూడా పయనమయ్యారు.



ఛాంపియన్‌షిప్-2024 పోటీలకు ఎంపికైన క్రీడాకారులు



మాట్లాడుతున్న చెంగల్రాయనాయుడు, గన్నమని చక్రవర్తి తదితరులు

తప్పుడు ధ్రువపత్రాలన్న ఆరోపణలు అవాస్తవం

బాస్కెట్‌బాల్ అసోసియేషన్ వెల్లడి

రామచంద్రపురం, న్యూస్‌టుడే: బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఇన్ ఆంధ్రప్రదేశ్‌పై ఇటీవల కొందరు చేసిన ఆరోపణలన్నీ అవాస్తవాలని రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు టి.చెంగల్రాయనాయుడు, ప్రధాన కార్యదర్శి గన్నమని చక్రవర్తి తీవ్రంగా ఖండించారు. రామచంద్రపురం కృత్తివెంటి పేర్రాజు పంతులు క్రీడా ప్రాంగణంలో దివంగత జీఎంసీ బాలయోగి పేరున నిర్వహిస్తున్న 9వ సబ్ జూనియర్స్ బాలబాలికల బాస్కెట్‌బాల్ పోటీల వేదికపై శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ.. 17 మంది నకిలీ జనన ధ్రువపత్రాలన్న మాటలే అవాస్తవమన్నారు. 2017లో వాటిని పరిశీలించాల్సిన బాధ్యత అప్పటి కార్యదర్శి పిఠాపురానికి చెందిన ఉపేంద్రపై ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన క్రీడాకారుల ధ్రువపత్రాలు నకిలీ అనడం సరికాదని తెలిపారు. 2017-18లో రూ.1.30 లక్షలు దుర్వినియోగం అన్న ఆరోపణలను ఖండించారు. ఆడిట్‌లో రూపాయి తేడా వచ్చినా తదుపరి సంవత్సరం నుంచి బీఎఫ్‌ఐ అనుమతి ఉండదని గుర్తుచేశారు. ఒక్క ఏడాదే అడ్వాన్స్ ఇచ్చారని, వాటిని క్రీడాకారులకు నిబంధనల ప్రకారం ఖర్చు చేశామన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఎస్.సి బోస్, జి.భూషణరావు, ఈసీ సభ్యులు జి.శ్రీనివాసరావు, కె.మురళీమోహన్, జి.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా.. 9వ సబ్ జూనియర్స్ బాలబాలికల బాస్కెట్‌బాల్ పోటీలు రెండోరోజు హోరాహోరీగా సాగాయి. 11బాలుర జట్లు, 8 బాలికల జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. 12వ తేదీతో పోటీలు ముగుస్తాయని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నమని చక్రవర్తి తెలిపారు.

గ్రీవెన్స్ ఫిర్యాదుపై తహసీల్దార్ విచారణ

కాట్రేనికోన: పట్టాదారు పాసుపుస్తకం మంజూరులో జాప్యంపై కందికుప్ప బొజ్జావారిపేటకు చెందిన బొజ్జా విజయ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. కలెక్టరు ఆదేశాలతో తహసీల్దారు సునీల్ కుమార్ శుక్రవారం బాధితురాలిని కార్యాలయానికి పిలిచించుకుని వివరాలు సేకరించారు. ఆమె భూమికి సంబంధించిన విషయాలు అడిగి తెలుసుకున్నారు. రెండెకరాల భూమికి పట్టాదారు పాసుపుస్తకం రానీయకుండా కొందరు అడ్డుకుంటున్నాని ఆమె ఆరోపిస్తూ తనకు న్యాయం చేయాలని కోరారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆయన సూచించారు. రెండు నెలల్లో పాస్‌బుక్ మంజూరు చేస్తామని తహసీల్దార్ హామీ ఇచ్చారు.

సౌదీలో ఉన్న భర్తను కాపాడాలని వినతి



మాట్లాడుతున్న బాధితుడి భార్య తేజశ్రీ

రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: పొట్టకూటి కోసం సౌదీ వెళ్లి, ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తన భర్త సానబోయిన సాయిబాబాను కాపాడి ఇక్కడికి తీసుకువచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రావులపాలెం మండలం లక్ష్మీపోలవరానికి చెందిన తేజశ్రీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేశ్‌లకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆమె ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ సాయిబాబా రెండేళ్ల క్రితం సౌదీ వెళ్లి హెల్పర్‌గా పని చేస్తున్నారని, ఇటీవల తలపై ఇటుక పడటంతో మెదడులోని నరాలు దెబ్బతిన్నాయని తెలిపారు. శస్త్రచికిత్సకు సుమారు రూ.15 లక్షలు ఖర్చవుతుందని అక్కడి వైద్యులు తెలిపారన్నారు. పేద కుటుంబానికి చెందిన తమకు అంత ఖర్చు చేసే స్థోమత లేదని వాపోయారు. ఇప్పటికే కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఎంపీ హరీష్‌మాథుర్, మంత్రి సుభాష్‌లను కలుసుకుని తమ కష్టాలు చెప్పుకొన్నామన్నారు. తన భర్తను స్వదేశానికి రప్పించి వైద్యం అందించి ఆదుకోవాలని ఆమె కోరారు.

వినాయకస్వామికి ఆనందసాగర్ ప్రత్యేక పూజలు



పౌరసరఫరాల సంస్థ డైరెక్టరుకు స్వాగతం పలుకుతున్న తెదేపా నేతలు

అయినవిల్లి: సిద్ధివినాయక స్వామివారిని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ మోకా ఆనందసాగర్ శుక్రవారం దర్శించుకుని పూజలు చేశారు. ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అర్చకుడు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. నేదునూరు ఎంపీటీసీ సభ్యుడు ఇందుగుల వెంకటరామయ్య, తోట సుబ్బారావు, గుమ్మడి వెంకటేశ్వరరావు, మోర్త సత్తిబాబు, పోతులు వెంకట్రావు పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

యానాంలో క్రీడల శాఖ కార్యదర్శి పర్యటన

యానాం: పుదుచ్చేరి క్రీడల శాఖ కార్యదర్శి అమర్నాథ్ ఆర్ తల్‌వాడే శుక్రవారం యానాంలో పర్యటించారు. వైఎస్సార్ ఇండోర్ స్టేడియం, జిమ్, ఈతకొలను, బాస్కెట్‌బాల్ కోర్టు, జీఎంసీ బాలయోగి స్టేడియాలను ఆయన తనిఖీచేశారు. స్టేడియంలో సమస్యలను దిల్లీలో పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ఆయనకు వివరించారు. యానాం నుంచి వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను బ్యాడ్మింటన్ క్లబ్ కార్యదర్శి కాపగంటి సుమన్ పరిచయం చేశారు. కార్యక్రమంలో ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్.మునిస్వామి, స్టేడియం ఇన్‌ఛార్జి పాలికి ప్రకాశ్ ఉన్నారు.



అమర్నాథ్ ఆర్ తల్‌వాడేకు సమస్యలు వివరిస్తున్న మల్లాడి కృష్ణారావు

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	11,500
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	17,500
గటగట	15,500
కొత్తకాయ: గండేరా	16,500
గటగట	14,500
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	14,000-15,000
కొత్త (పచ్చి) కాయ	13,500-14,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	3,750
కిలో	260

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	125-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	213-00
స్కిన్‌లెస్	243-00

తీరంలో పర్యాటకుల సందడి

అంతర్వేది బీచ్‌లో శుక్రవారం పర్యాటకుల సందడి నెలకొంది. దసరా సెలవులు కావడంతో అనేక ప్రాంతాల నుంచి సందర్శకులు తరలివచ్చి సముద్ర స్నానాలు చేసి సేదదీరారు. ఆటపాటలతో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. సాగర సంగమ ప్రదేశాన్ని సందర్శించి దీప స్తంభం పైనుంచి తీర అందాలను వీక్షించారు. పిల్లలు, పెద్దలు గుర్రపు స్వారీలు చేస్తూ సందడి చేశారు.

\- న్యూస్‌టుడే, సఖినేటిపల్లి



అంతర్వేది బీచ్‌లో పర్యాటకులు



సందర్శకుల గుర్రపు స్వారీ

విజయ దశమి శుభాకాంక్షలు

Advt Spl. Feature

శ్రీ బాలాత్రిపుర సుందరీ దేవి

త్రిపురాత్రయంలో శ్రీ బాలాత్రిపురసుందరీదేవి మొదటిది.బాలాదేవి ఎంతో మహిమాన్వితమైనది. ఈమెను ధ్యానిస్తేనేదుర్గాదేవి సంతోషిస్తుంది.

శ్రీ గాయత్రీదేవి

సకలమంత్రాలకీ మూలమైన శక్తిగా వేదమాతగా ప్రసిద్ధిగాంచిన శ్రీ గాయత్రీదేవి ముక్తా, నిద్రుమ, హేమ, నీల, ధవళ, వర్ణాలతో ప్రకాశిస్తూ పంచముఖాలతో దర్శనమిచ్చేసంధ్యావందన అధిష్ఠాన దేవత.

శ్రీ అన్నపూర్ణాదేవి

అన్నం పరబ్రహ్మ స్వరూపం, అన్నం సర్వ జీవనాధారం అటువంటి అన్నాన్ని ప్రసాదించేది శ్రీ అన్నపూర్ణాదేవి. నిత్యాన్నదానేశ్వరిగా నిటాలాక్షప్రాణేశ్వరిగా అన్నపూర్ణాదేవి తనబిడ్డమైన మనకే గాక సకల జీవరాశులన్నింటికి ఆహారాన్ని ప్రసాదిస్తుంది.

శ్రీ మహాలక్ష్మీ దేవి

శ్రీ కనకదుర్గమ్మ త్రిశక్తుల్లో ఒకటైన మహాలక్ష్మి స్వరూపిణి 1.సత్యలక్ష్మి, 2. భోగలక్ష్మి, 3.రాజ్యలక్ష్మి, 4. యోగలక్ష్మి, 5.విద్యాలక్ష్మి, 6.సౌభాగ్యలక్ష్మి, 7.అమృతలక్ష్మి 8.కామ్యలక్ష్మి అనే ఎనిమిది విధాలుగా మహాలక్ష్మీదేవి కనిపిస్తుంది.

శ్రీ సరస్వతీ దేవి (మూలానక్షత్రం)

చదువుల తల్లి సరస్వతీదేవి మానవులకు సకల విద్యలనూ ప్రసాదించి వారిలో జ్ఞానదీపాన్ని వెలిగించే విద్యాశక్తి, సరస్వతి అమ్మవారు.

శ్రీ లలితా త్రిపురసుందరీదేవి

త్రిపురాత్రయంలో రెండవ శక్తి ఈ లలితాదేవి బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల కన్నా పూర్వం నుంచి ఉన్నది. కాబట్టి త్రిపురసుందరి అని పిలువబడుతోంది.

శ్రీ దుర్గాదేవి (దుర్గాష్టమి)

అశ్వయుజ శుద్ధ అష్టమి నాడు అమ్మవారిని శ్రీ దుర్గాదేవిగా అలంకరిస్తారు. దుర్గతుల్ని నాశనం చేసిదుర్గాదేవి " దుఃఖేన గుంతు శక్యతే ఇతి దుర్గా" అనిఅంటారు. అటువంటి శక్తి స్వరూపిణి దుర్గాదేవి.

శ్రీ మహిషాసుర మర్దినీదేవి

మహిషాసురుడి వల్ల తీవ్రమైన కష్టాలు పడుతున్న ఇంద్రాది దేవతలంతా తమ శరీరాల్లోంచి దివ్య తేజస్థుల్ని బైటికి ప్రసరించారు. ఆ తేజస్థులన్నీ కలిసిపోయి ఒక దివ్య తేజోమూర్తి పుట్టింది.

శ్రీ రాజరాజేశ్వరి దేవి

అశ్వయుజ శుద్ధ దశమి రోజున అమ్మవారిని శ్రీరాజరాజేశ్వరీదేవిగా అలంకరిస్తారు. మహాత్రిపుర సుందరి, శ్రీచక్రఅధిష్టాన దేవత ఈమె. శ్రీ లలితాదేవినే రాజరాజేశ్వరిగా కొలుస్తారు.